కె.నరసింహా చారి, 9866471343
రామాంజనేయ దస్తావేజు లేఖరి
రామగుండం సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఎదురుగ
డాక్యుమెంట్ రైటర్
రిజిస్ట్రేషన్లు, E.C లు, దస్తావేజుల నకల్, మార్కెట్ వ్యాల్యు, మ్యారేజ్ రిజిస్ట్రేషన్లు చేయబడును.

ఆకాంక్ష
తెలుగు డైలీ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
'ఆకాంక్ష' దినపత్రికలో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను
Web Site : akankshanews.com
M: akankshanewsdaily@gmail.com
ఆకాంక్ష డైలీ దినపత్రిక
స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను
ఎడిటర్ : పెనగోండ సతీష్, సెల్ : 8333818121
చీఫ్ ఎడిటర్ దాట్ల జెమ్స్‌రెడ్డి సెల్ : 9059188532

ప్రచురణ : తెలంగాణ | గురువారం 01-5 - 2025 | సంపుటి :1 | సంచిక :13 | పేజీలు : 8 | వెల : 5-00

# సిఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరణ

**అభినందనలు తెలిపిన మాజీ సిఎస్ శాంతికుమారి**

హైదరాబాద్(**ఆకాంక్ష న్యూస్**)రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి పదవీవిరమణ చేయడంతో.. రామకృష్ణా రావును ప్రభుత్వం నూతన సిఎస్ గా నియమించింది. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వచ్చే ఆగస్టులో ఆయన పదవీ విరమణ చేయనున్నారు. ఆయన తన సర్వీసులో నల్లగొండ జాయింట్ కలెక్టర్‌గా, గుంటూరు జిల్లా కలెక్టర్‌గా, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ డైరెక్టర్ జనరల్‌గా, 2016 నుంచి ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. 2021 నుంచి ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న కుడ్లిగి రామకృష్ణారావు బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఈ



కార్యక్రమంలో మాజీ సిఎస్ శాంతికుమారితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. కొత్త సిఎస్‌కు ఆమె అభినందనలు తెలిపారు.

# కులగణన సర్వే చారిత్రక నిర్ణయం

- కాంగ్రెస్ ఏనాడూ నిర్వహించలేక పోయింది
- మోదీ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు
- కేంద్రమంత్రి బండి సంజయ్



హైదరాబాద్,ఏప్రిల్30(**ఆకాంక్ష న్యూస్**)

దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు- కుల గణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సాహసోపేత నిర్ణయం తీసుకున్న ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలగబోతోందని, అత్యంత శాస్త్రీయంగా కేంద్రం నిర్వహించే ఈ సర్వేలో కులాల వారీగా ఎంత జనాభా ఉందో నిక్కచ్చిగా తెలుతుందని.. తద్వారా ఏ కులానికి నష్టం వాటిల్లకుండా రిజర్వేషన్ల అమలులో న్యాయం జరిగే అవకాశముందని వివరించారు.ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ విజయమంటూ ఆ పార్టీ నేతలు ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటని అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ కుల గణనకు వ్యతిరేకి. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఏనాడూ దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించకపోవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. జనగణన సమయంలో కూడా కులాన్ని చేర్చలేదుని.. కులగణన చేపట్టాలంటూ 2010లో దేశవ్యాప్తంగా చాలా రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తే ఈ అంశంపై మంత్రుల బృందాన్ని నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నియమించింది. కానీ, కుల గణనకు బదులుగా సర్వే మాత్రమే నిర్వహించాలని నిర్ణయించిందే తప్ప శాస్త్రీయ పద్ధతిలో కులగణన నిర్వహించనే లేదు.

# కులగణనపై తెలంగాణ మాట చెల్లింది

## కేంద్ర నిర్ణయంతో రాహుల్ విజన్ సాకారం- కేంద్రానికి సిఎం రేవంత్ కృతజ్ఞతలు



హైదరాబాద్,ఏప్రిల్30 (**ఆకాంక్ష న్యూస్**) కుల గణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర క్యాబి నెట్‌కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం నిర్ణయంతో రాహుల్ గాంధీ విజన్ సాకారం కాబోతోందని పేర్కొన్నారు. రాహుల్ విపక్షంలో ఉండి కూడా కేంద్ర విధానాన్ని ప్రభావితం చేశారు. దేశంలో కులగణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే. రాహుల్ విజన్‌తో రాష్ట్రంలో కులగనణ చేపట్టాం. కులగణన కోసం కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరాడింది. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు దిల్లీలోనూ ఆందోళన చేశారు. తెలంగాణ చేసింది.. దేశం అనుసరిస్తోందని మరోసారి రుజువైం దని అన్నారు.కులగణనపై కేంద్రం తీసుకున్న నిర్ణయం పై తాజాగా స్పందించారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా కులగలను చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని, భారత్ జోడో యాత్రలో చెప్పిన మాట ప్రకారం కులగణన చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం అసెంబ్లీ తీర్మానం చేశామని, ప్రతిపక్షంలో ఉన్న రాహుల్ గాంధీ విజన్ అమలులోకి వచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ నిర్ణయాన్ని దేశం అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందని, కులగణన చేయాలని కేంద్ర నిర్ణయించడానికి స్వాగతిస్తు న్నామని ఆయన అన్నారు. ఈ విషయమై సీఎం ప్రధాని మోడీకి, కేంద్ర మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే జాతీయ జనగణన లో కుల గణన చేర్చడం తెలంగాణ ప్రభుత్వ విజయం అని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కుల గణన రాష్ట్ర వ్యాప్తంగా అమలు జరిగి చట్టం చేసి 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసి పంపింది. కేంద్ర ప్రభుత్వం బీసీ లకు తెలంగాణ లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేశామని పొన్నం తెలిపారు. కులగణన చేసి తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారిందని, ఇప్పుడే కేంద్ర ప్రభుత్వ జన గణన ద్వారా జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని ప్రకటించింది. ఇది తెలంగాణ ప్రభుత్వ, ప్రజల విజయమని ఆయన అన్నారు. 1931లో బ్రిటిష్ కాలంలో జాతీయ స్థాయిలో కుల గణన జరిగిందని.., ఇది రాష్ట్ర ప్రభుత్వ విజయం సహకరించిన ముఖ్యమంత్రికి ,ఉప ముఖ్యమంత్రికి సహచర మంత్రులకు, పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవా దాలని, రాబోయే జనగణనలో కుల గణన చేస్తామని చెప్పడం బలహీన వర్గాల మంత్రిగా మీకు అభినందనలు కృతజ్ఞతలు అంటూ వ్యాఖ్యానించారు.

# డిగ్రీలు వస్తున్నా... స్కిల్స్ ఉండడం లేదు

- అందుకే స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం
- న్యాక్ కార్యక్రమలో మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్30 (ఆకాంక్ష న్యూస్)ఈ విషయం ఆలస్యమైన చారిత్రాత్మక నిర్ణయం ప్రస్తుత పోటీ ప్రపంచంలో కష్టపడి చదివి డిగ్రీ తీసుకొని బయటకు వచ్చిన యువతకు స్కిల్స్ ఉండటం లేదని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన చెందారు. యువతలో స్కిల్స్ పెంచేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందని అందు కోసమే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని అన్నారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ న్యాక్ లోబుధవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కోమటి రెడ్డి ముఖ్య అథిదిగా హాజరయ్యారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీ÷-న్ ను, సోలార్ రూఫ్ టాప్, స్పేస్ అకాడమీ డబ్బింగ్ స్టూడియో ను, సి ఎస్ ఆర్ కింద ఐసీఐసీఐ బ్యాంక్ ఏర్పాటు చేసిన 100 కె వి సోలార్ ప్లాంట్ ను మంత్రి ప్రారంభించారు. సినిమా కోర్సులు నేర్చుకున్న 22 మంది బ్యాచ్ కు ఆయన



సర్టిఫికెట్ లు అందచేశారు. ఈ సందర్భంగా కోమటి రెడ్డి మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగుమే పెద్ద సమస్యగా మారిందని, ఉద్యోగాలు లేక యువత మాదక ద్రవ్యాలకు బానిస అవుతుందని అన్నారు. నిరుద్యోగ సమస్యను ఎదుర్కొనేందుకు యువతకు వివిధ రంగాలలో స్కిల్ యూనివర్సిటీ- శిక్షణ ఇస్తుందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కి సీఎం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మహిళలకు ఇళ్ళ నిర్మాణంలో మెస్త్రి ట్రైనింగ్ ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ళ స్కీమ్ కింద చేపట్టే నిర్మాణాలు వారితోని చేయిస్తు న్నామని కోమటిరెడ్డి అన్నారు.

# వైభవంగా దేవినేని కుమారుడి వివాహం



## వధూవరులను ఆశీర్వదించిన రేవంత్

విజయవాడ,ఏప్రిల్30 (ఆకాంక్ష న్యూస్)ఈ విషయం ఆలస్యమైన చారిత్రాత్మక నిర్ణయం తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడి వివాహ వేడుక ఘనంగా జరిగింది. నగర శివారు కంకిపాడులో జరిగిన ఈ వేడుకకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్ తో పాటు- తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ముఖ్యనేతలు హాజరయ్యారు. నూతన వధూవరులు నిహార్, సాయి నర్మదలను వారు ఆశీర్వదించారు.

తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి విజయవాడ చేరుకున్న రేవంత్‌రెడ్డికి హెలిప్యాడ్ వద్ద ఏపీ మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్‌రెడ్డి స్వాగతం పలికారు. రేవంత్, మంత్రి నారా లోకేశ్ కలిసి వివాహ వేడుక వద్దకు వచ్చారు.

# వ్యసనం అనర్థ హేతువు

తిరు మల,ఏప్రిల్30 సోమరిని ఎవ్వ రూ ఏమీ చేయలేరు. కష్టపడే తత్వం లేని వారిని దేవుడు కూడా ఆదు కోలేడు. ఎవరో వస్తారని ఏదో చేసా_్తని భ్రమలో మునిగిపోతూ కర్తవ్యాన్ని మరచే మనిషిని దేవుడు కూడా బాగుపరచలేడు.మనిషికి భాగ్యదాయక క్షణాలు ఎప్పుడో కానీ రావు. అలా వచ్చినవాటిని చక్కగా ఉపయోగించుకొనేవాడికి జీవితం ఆనంద బృందావనం అవుతుంది. సత్యం కఠినంగానే ఉంటుంది. మనిషి సత్యవచస్సులోని ఆంతర్యాన్ని తెలుసుకొని ఆచరిస్తే, ఆ కఠినవచస్సు అమృతమయం అవుతుంది. అనేక వ్యసనాలకు మనిషి బానిస అవుతాడు. అలాంటివాడికి వ్యసనాలను మానుకొమ్మని చెప్పే మాటలు రుచించవు. నిప్పుల్లోకి దూకే మిడతకు ఆ నిప్పు కాల్చివేస్తుందనే సత్యం తెలియదు. అలాగే వ్యసనాలకు లోనైన మనిషికి వాటి పర్యవసానం ఎలా ఉంటుందో తెలియదు. వ్యసనపరుడికి తాత్కాలికంగా లభించే ఆనందం, సుఖమే నచ్చుతాయి. అందుకే వ్యసనపరులు వ్యసనపరులతోనే సహవాసం చేస్తారు. మంచివాళ్లు చెప్పే మాటలు వారి చెవులకు శూలాల్లా గుచ్చుకొంటాయి. గాడిదకు గంధం వాసన తెలియనట్లు, పందికి పరమాన్నపు రుచి తెలియనట్లే- వ్యసనపరుడికి హితవచన మహిమ తెలియదు. మనిషి బాగుపడాలంటే పెద్దలపట్ల భయమైనా ఉండాలి, లేదా మంచి విషయాలపై భక్తి అయినా ఉండాలి. భయం కాని, భక్తి కాని లేని మనిషి తెగిన గాలిపటంలా ఎక్కడ పతనమవుతాడో ఎవరికీ తెలియదు. చేతులు కాలాక ఆకులు పట్టుకొన్న చందంగా, మనిషి అధోగతిపాలైన తరవాత జ్ఞానోదయమైనా చేయగలిగిందేమీ ఉండదు.

## ఎండాకాలంలో జాగ్రత్తలు అవసరం

### ప్రజలకు వైద్యుల సూచన




ఆదిలాబాద్,ఏప్రిల్30 ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. అయితే అకాల వర్షాలతో కొంత తగ్గినా మేలో ఎండలు మండిపోనున్నాయి. రానున్న రోజుల్లో పగటి ఉష్ణోగ్రతల స్థాయి పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఇటీవలి ఎండలకే సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భానుడి ప్రభావంతో బయటకు రావడానికే జంకుతున్నారు. ఎండ వేడిమి తట్టుకోలేక ప్రజలు ఇళ్ల నుంచి బయటికి వచ్చే పరిస్థితి లేదు. వేసవి కాలంలో వడదెబ్బకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నీటిని, ఓఆర్ఎస్ ద్రావకాన్ని, మజ్జిగను అధిక మోతాదులో తీసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వేడి ఎక్కువగా ఉంటోంది. ఎండలతో పాటు వడగాల్పుల ప్రభావం అధికంగా ఉండటంతో ఉదయం 11 గంటల తర్వాత ప్రధాన రహదారిపై ప్రజలు తిరగలేని పరిస్థితి ఉంది. భానుడి ప్రతాపానికి రహదారులపై జన సంచారం లేక నిర్మానుష్యంగా మారింది. చిన్న చిన్న పనిచేసే కార్మికులు వేడికి తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. వేడి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు శీతల పానీయాలను సేవిస్తున్నారు. ఇళ్లల్లో శీతల యంత్రాలు, కూలర్ల వినియోగం విపరీతంగా పెరిగింది.

## కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మకాలు

### సమస్యలు రాకుండా చూడాలి

కామారెడ్డి,ఏప్రిల్30 ఎన్నో కష్టాలు పడి పంట పండించిన రైతుకు గిట్టుబాటు, మద్ధతు ధర కల్పించేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. మార్కెట్‌కు సరుకు తెచ్చే రైతుకు ఏలాంటి కష్టం కలుగకుండా చూడాలని, కొనుగోళ్లలో జాప్యం లేకుండా, హమాలీల సమస్య రాకుండా చూడాలని అన్నారు. రైతు నుంచి సరుకులు కొనుగోలు చేసిన 24గంటల్లో బస్తాలను తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు పడే అవకాశం ఉన్నందున పంటలకు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. మార్కెట్ యార్డుకు వచ్చే ఏ ఒక్క రైతుకూ నష్టం వాటిల్లకుండా మద్ధతు ధర లభించేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. తద్వారా రైతులకు ప్రభుత్వ మద్దతు, గిట్టుబాటు అందుతుందన్నారు.తేమ సాకుతో కొనుగోలు నిరాకరించవద్దని అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా కమీషన్ ఏజెంట్లు, ట్రేడర్లు రైతులకు తప్పనిసరి తక్‌పట్టీలు ఇచ్చే విధంగా చూడాలని, ప్రతీ కొనుగోలు నిబంధనల ప్రకారం జరగకుంటే కమీషన్ ఏజెంట్లకు నోటీసులు ఇవ్వాలని అన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వేధింపులు

గుంటూరు,ఏప్రిల్30గ్రామ పంచాయతీల్లో అనేక ఏళ్ల నుండి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల్ని కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. గ్రామాల్లో రోడ్లు శుభ్రం చేయటం, మలినాలు తొలగించటం, మంచినీటి సరఫరా, వీధి దీపాల రిపేర్లు తదితర విభాల్లో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న వర్కర్లను ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని యూనియన్ నాయకులు అన్నారు. ఏనాటికైనా తమ ఉద్యోగాలు రెగ్యులరైజ్ అవుతాయని ఆశగా ఉన్న వారికి ప్రతి ఏటా నిరాశే ఎదురవుతుందన్నారు. మేడే రోజు ఘనంగా ఉపన్యాసాలు ఇస్తున్న నాయకులు కార్మికులను మాత్రంపట్టించుకోవడం లేదన్నారు. పాలకపార్టీలు ఎన్నికల్లో రెగ్యులరైజ్ చేస్తామని వాగ్ధానం చేసి ఎన్నికల తర్వాత హామీలు గాలికొది లేస్తున్నారని విమర్శించారు.

నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నాయని, కరెంటు బిల్లులు పెరుగుతున్నాయని, కానీ వర్కర్ల వేతనాలు మాత్రం పెరగట్లేదన్నారు. పంచాయతీరాజ్ కమిషనర్ పంచాయతీ కార్మికులకు అభద్రత లేకుండా చర్యలు తీసుకోవాలనిజిల్లాల కలెక్టర్లు, డిపిఓలకు ఆదేశాలు ఇచ్చినా ఇప్పటి వరకూ అవి ఆచరణ రూపం దాల్చలేదన్నారు. జిల్లాలో బకాయి వేతనాలు ఒకేసారి ఇవ్వట్లేదన్నారు. కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేనియోడల పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధం అవుతామని హెచ్చరించారు.

# బంకర్‌లో దాక్కున్న ఉగ్రవాది హఫీద్ సయీద్

### భారీగా భద్రత కల్పించిన పాక్ ప్రభుత్వం



ఇస్లామాబాద్,ఏప్రిల్30 భారత మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, లష్కరే తోయిబా చీఫ్, ముంబై దాడుల సూత్రధారి హఫీజ్ సయీద్‌కి పాకస్తాన్ భారీ ఎత్తున భద్రత కల్పిస్తోంది. తన ఇంట్లోనే ఉన్న బంకర్లో అతను దాక్కున్నాడు. అతనికి ప్రభుత్వం కూడా భారీగా భద్రత కల్పించింది. పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడింది లష్కరే ప్రాక్సీ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఉగ్రవాదులే అని తేలింది. . పహల్గామ్ దాడి తర్వాత భారత టార్గెట్‌లో ఖచ్చితంగా హఫీజ్ సయీద్ ఉన్నాడని తెలిసి పాకిస్తాన్ ప్రభుత్వం, ఐఎస్ఐ అతడికి హై లెవల్ సెక్యూరిటీని కల్పించినట్లు- తెలుస్తోంది. పాకిస్తాన్ పంజాబ్ రాజధాని లాహోర్‌లోని జన సాంద్రత ఎక్కువగా ఉండే ఒక ఏరియాలో హఫీజ్ సయీద్ నివసిస్తున్నాడు. సాధారణంగా, ఉగ్రవాదులు మారుమూల ప్రాంతాల్లో ఉంటారు. అయితే, హఫీజ్ సయీద్ మాత్రం బిజీ ఏరియాలో నివసిస్తున్నాడు. అతడి నివాసంలో మసీదు, మదర్సా ఉన్నాయి. అతడి కోసం ఒక ప్రైవేట్ పార్కు కూడా ఉన్నట్లు- నిఘా వర్గాలు గుర్తించాయి. పాకిస్తాన్ ప్రభుత్వ భద్రతలో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది అత్యంత విలాసవంతమైన జీవితం గడుపుతున్నాడు.

హఫీస్ సయీద్ ఉంటున్న భవనం కింద బంకర్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇన్నాళ్లు హఫీజ్ సయీద్ జైలు ఉన్నాడని పాకిస్తాన్ బుకాయిస్తూ వస్తోంది. కానీ, అతను మాత్రం దర్జాగా అతడి నివాసం నుంచే ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగిస్తున్నాడు. గత నెలలో, హఫీజ్ సయీద్ సన్నిహితుడు అబూ ఖతల్ హత్య తర్వాత పాకిస్తాన్ హఫీజ్ సయీద్‌కి భద్రతను కట్టు-దిట్టం చేసింది. పహల్గామ్ దాడి నేపథ్యంలో ఈ భద్రతను మరింత పెంచినట్లు- తెలుస్తోంది.

పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ అతడి నివాసాన్నే సబ్ జైలుగా మార్చింది. సయీద్ బాహ్య ప్రాంతాలకు వెళ్లకుండా ఐఎస్ఐ అతడిని నిరోధిస్తున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు తెలిపాయి.

## అందాల పోటీలను అంతా వ్యతిరేకించాలి

తిరుపతి,ఏప్రిల్30 హైదరాబాద్‌లో అందాల పోటీలతో స్త్రీలను అవమానించరాదని, ఈ పోటీలను అందరూ వ్యతిరేకించాలని.. సీపీఐ కార్యదర్శి నారాయణ అన్నారు. పవిత్రమైన స్త్రీ జన్మను అపవిత్రం చేయొద్దని అన్నారు. తిరుపతి జిల్లా గూడూరులో మేనకోడలకు చెందిన కావేరి ఫుడ్ ప్రొడెక్ట్ షాపును నారాయణ ప్రారంభించి మాట్లాడారు. తన మేనకోడలు పావని అందాల పోటీలో పాల్గొంటే ఫస్ట్ వస్తుందని ఛలోక్తులు విసిరారు. కానీ అలా చేయడం తప్పని.. పవిత్రమైన స్త్రీ జన్మను అపవిత్రం చేయొద్దని కోరారు. కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అందాల పోటీ-లు నిర్వహించడం అత్యంత బాధాకరం అన్నారు. ఈ పోటీ-లను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. తన మేనకోడలు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదిలి పది మందికి సేవ చేయాలన్న సంకల్పంతో స్వయం ఉపాధిని ఎంచుకుందని గుర్తుచేశారు.

## నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల




హైదరాబాద్,ఏప్రిల్29 తెలంగాణ పదో తరగతి ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. ఈ మేరకు విద్యా శాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ సారి కొత్తగా మార్కులతో పాటు- సబ్జెక్టుల వారీగా గ్రేడ్స్ ప్రకటించనున్నారు. ఆ విధంగానే మార్క్స్ మెమోలు జారీ కానున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగిన పది పరీక్షలకు 5 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. విడుదలయిన పదో తరగతి ఫలితాలను వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ఇక నుంచి పదో తరగతి మెమోల్లో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లు ఇవ్వనున్నారు. జీపీఏ అనేది తీసివేయనున్నారు. మార్కుల మెమోలపై సబ్జెక్టులవారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడు పొందుపరచనున్నారు. చివరగా విద్యార్థి పాసయ్యారా? ఫెయిల్ అయ్యారా? అనేది వివరంగా ఇస్తారు. ఇంకా బోధనేతర కార్యక్రమంలో స్టూడెంట్స్‌కు గ్రేడ్లు ఇస్తారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీ-స్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రిస్తారు.

## సింహాచలం ఘటనపై పవన్ తదితరుల విచారం

### ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్న లోకేశ్



అమరావతి,ఏప్రిల్30సింహాచలంలో గోడ కూలిన ఘటనలో ఏడుగురు భక్తులు మృతిచెందినట్లు- తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. చందనోత్సవ సమయాన ఈ ఘటన చోటుచేసుకోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో జనసేన పార్టీ పోస్ట్ చేసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది. విశాఖపట్నం జిల్లా అధికారుల నుంచి ఈ ఘటన వివరాలు తెలుసుకున్నాను. భారీ వర్షాల మూలంగా గోడ కూలిందని చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించానని పవన్ పేర్కొన్నారు. సింహాచలం ఆలయం వద్ద జరిగిన దుర్ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని మంత్రి నారా లోకేశ్ విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో గాయపడిన వారికి విశాఖ కేజీహెచ్‌లో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.
బాధిత కుటు-ంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయని వివరించారు. సింహాచలం దుర్ఘటనపై భాజపా ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్యూలైన్‌లో ఉన్న ఏడుగురు మృతిచెందడం బాధాకరమన్నారు.

చందనోత్సవ సమయాన ఘటన జరగడం దురదృష్టకరమంటూ.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సింహాచలం ప్రమాదంపై స్పీకర్ అయ్యన్న పాత్రుడు, మంత్రులు కొల్లు రవీంద్ర, సంధ్యారాణి, ఆనం రామనారాయణరెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి, నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవి, నారాయణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## కాళేశ్వరంపై విమర్శలు మానండి

### నిరుపయోగ ప్రాజెక్టుగా చిత్రీకరణ తగదు

### ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి



నిజామాబాద్,ఏప్రిల్30 తెలంగాణ అంటేనే ఒక గొప్ప చరిత్ర.. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యాక రాష్ట్రానికి మరో చరిత్ర సృష్టించిందని, కానీ కాంగ్రెస్ పాలకులు దీనిని విఫల ప్రాజెక్టుగా చూపాలని చేస్తున్న ప్రయత్నాలు ఫలించవని ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. కాళేశ్వరం ద్వారా మన సత్తా ఏమిటో కెసిఆర్ రుజువు చేశారని అన్నారు. రాష్ట్రంలో ఒక అద్భుతం కాళేశ్వరంతో సాక్షాత్కరించిందని, ఎండా కాలంలోనూ చెరువుల్లో నీటిని నింపిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. రాష్ట్ర ప్రజలను ఉన్నత స్థాయిలో నిలబెట్టాలన్న కేసీఆర్ ఆకాంక్షకు ప్రతిరూపంగా ప్రాజెక్టు నిర్మాణం సాగిందని అన్నారు. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుతోనే 70 ఏళ్లు దరిద్రం వదలిందని అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ఉత్తర తెలంగాణలో 37 లక్షల ఎకరాలకు సాగునీరు నిరంతరం అందుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కడుతుంటే కాంగ్రెస్ వాళ్లు అప్పులు చేసి కట్టడం కూడా గొప్పేనా అంటూ హేళన చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు నీటిని చూసి కళ్లు కుడుతున్నాయని అన్నారు. భవిష్యత్ తరాలు కేసీఆర్‌ను అపర భగీరథుడిగా చెప్పుకుంటాయని అన్నారు. అన్నారం, మేడిగడ్డ, కన్నెపల్లి, సుందిళ్ల ఈ మారుమూల గ్రామాలు నిన్నటి వరకు బాహ్య ప్రపంచానికి తెలియదని, ఈరోజు ఆ పల్లెల గురించి ప్రపంచం చెప్పుకుంటుందంటే ఆ గొప్పతనమంతా కేసీఆర్‌దే అన్నారు. 70 ఏళ్లుగా ఈ ప్రాంతాల మీదుగా గోదావరి జలాలు వృథాగా వెళ్లి సముద్ర గర్భంలో కలుస్తుంటే చూసుకుంటూ కూర్చున్న కాంగ్రెసోళ్లు ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు కడితే.. విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా మత్స్యకారులు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నారని, ఇప్పుడు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి ప్రాంతాలు ఎలా ఉన్నాయో అంతకంటే ఎక్కువ రెట్టింపు కాళేశ్వరంతో రూపురేఖలు మారుతాయన్నారు. రాష్ట్రంలోని అన్ని కుల వృత్తులకూ ఆర్థిక వనరులను సమకూర్చాలన్నదే కేసీఆర్ లక్ష్యమ న్నారు. అందులో భాగంగానే రూ. 5 వేల కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా సబ్సిడీ గొర్రెలను పంపిణీ చేశారన్నారు. ఎండాకాలంలో గొర్రెలు వాతావరణాన్ని తట్టుకునేలా ఈ దాణా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక విమర్శకు పదను పెట్టిందని అన్నారు. కాళేశ్వరంపై విమర్శలు మాని ఆ నీటిని ఉపయోగించాలని అన్నారు. ఏవైనా రిపేర్లు ఉంటే చేయాలని అన్నారు. అంతేగాని దానిని నిరుపయోగం చేసి నీటి సమస్యకు కారణం కారాదని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువతి మృతి...




మేడ్చల్(ఆకాంక్ష న్యూస్) :
ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొనడంతో ఓ యువతి మృతి చెందిన సంఘటన మేడ్చల్ రింగ్ రోడ్డు వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... మేడ్చల్ జిల్లా లింగంపేట మండలం నల్లమడుగు పెద్ద తండాకు చెందిన అర్చన ఇటీవలే ఇంటర్ పూర్తి చేసింది. అయితే సోదరుడు అరవింద్ తో కలిసి ద్విచక్ర వాహనంపై హైదరాబాద్ లో హెడ్ సెట్ పరీక్ష రాయడానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో లారీ ఢీకొనడంతో అర్చన అక్కడికక్కడే మృతి చెందగా అరవింద్ కు గాయాలయ్యాయి. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## తరుగు పేరుతో కోతలు విధిస్తున్నారని కొనుగోలు కేంద్రంలో రైతుల నిరసన...



భద్రాది కొత్తగూడెం జిల్లా(ఆకాంక్ష న్యూస్) :
తరుగు పేరుతో అడ్డగోలుగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో కోతలు విధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిరసన తెలిపారు. వివరాల్లోకి వెళ్తే... భద్రాది కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొలుగోలు కేంద్రంలో 17శాతం తేమ వచ్చిన వారికి క్వింటాలకు ఐదు నుండి ఏడు కేజీల వరకు తరుగు పేరుతో కోత విధిస్తున్నారని అన్నారు. అలాగే 7 కేజీల తరుగు ఇచ్చిన వారి వద్దనే కాంటాలు వేసేందుకు మిల్లర్లు అంగీకరిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. లేదంటే ధాన్యాన్ని తమ మిల్లులో దించుకోమని బెదిరిస్తున్నట్లు వారు వాపోయారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న రైతుల ఇబ్బందులను అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై విచారణ చేపట్టి బిల్లు యజమానిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.

## స్లాట్ బుకింగ్ వద్దు... పాత పద్ధతి ముద్దు...

### కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై దస్తవేజు లేఖరుల నిరసన...




కొత్తగూడెం జిల్లా(ఆకాంక్ష న్యూస్) : స్లాట్ బుకింగ్ వద్దు... పాత పద్ధతి ముద్దు... అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్లాట్ బుకింగ్ విధానాన్ని వ్యతిరేకిస్తూ కొత్తగూడెం జిల్లాలో దస్తావేజు లేఖరులు సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు బాధ్యులు మాట్లాడుతూ... స్లాట్ బుకింగ్ విధానంలో కాంగ్రెస్ సర్కార్ తీసుకువచ్చిన విధానాన్ని రద్దు చేయాలని పాత పద్ధతిని కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. భూ క్రయవిక్రయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన విధానంతో స్లాట్ బుక్ చేసుకునేటప్పుడు ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఆరోజు రిజిస్ట్రేషన్ చేసుకోకపోతే మరోసారి స్లాట్ బుక్ చేసుకునే విషయంలో ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయని వారు అన్నారు. దీంతో రిజిస్ట్రేషన్ ల సంఖ్య తగ్గి ప్రభుత్వ ఆదాయం కోల్పోయే పరిస్థితి కూడా ఉంటుందని ఉన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పాత విధానాన్ని కొనసాగించాలని వారు అన్నారు.

# గుదిబండలు కాదు – గుమ్మాలకు తోరణాలు

## దాతారుపల్లిలో టాస్కా ఫ్లెక్సీ ల ఆవిష్కరణ

## వయోవృద్ధులలో టాస్కా పై అవగాహన



యాదగిరిగుట్ట(ఆకాంక్ష న్యూస్) :
కుటుంబ పోషణ కోసం జీవితాంతం కష్టపడే తల్లి దండ్రులను గుదిబండలుగా కాకుండా మన ఇంటి గుమ్మానికి కట్టిన మామిడి తోరణాలుగా పిల్లలు భావించి వృద్ధుల ఆలనాపాలనా చూడాలని యాదగిరిగుట్ట మండల టాస్కా ( తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ) అధ్యక్ష కార్యదర్శులు ముడుంబై జయమోహనా చార్య, పులుగం చక్రపాణి విజ్ఞప్తి చేశారు.
బుధవారం మండ లంలోని దాతారుపల్లిలో అక్కడి వయోజ నులతో కలిసి టాస్కా ఫ్లెక్సీలను ఆవిష్కరించారు. వాల్ పోస్టర్ లను అతికించారు. ఈ సందర్భంగా టాస్కా ఆశయాలను వారు విశదీకరించారు. వృద్ధుల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన పథకాలను వివరించారు. సంఘటితంగా వుంటే సమస్యలు సులువుగా పరిష్కారం అవుతాయని అన్నారు. దాతరుపల్లి వయోవృద్ధులు మొగుళ్ళ లక్ష్మారెడ్డి, బత్తిని బాలరాజు, కాల్నె మల్లయ్య, కొమర్రాజు నర్సయ్య, సుదగాని పెద్దులు, దొమ్మట ఐలయ్య, పాల నర్సయ్యతో పాటు టాస్కా జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ రాగి సహదేవ్, నూకల సుధాకర్ రెడ్డి, దూషెట్టి రామచందర్ గౌడ్, వెలిశాల బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు. త్వరలో తిరిగి దత్తారుపల్లి కి జిల్లా టాస్కా నాయకులతో కలిసి వచ్చి గ్రామ టాస్కా కమిటీని వేస్తామని అధ్యక్ష కార్యదర్శులు ముడుంబై జయమోహనా చార్య, పులుగం చక్రపాణి వారికి తెలిపారు

## కారు బోల్తా ఇద్దరికి గాయాలు



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో బుధ వారం వైజంక్షన్ సమీపంలో అదుపుతప్పి కారు బోల్తా పడిన ఘటన చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం... స్థానిక వై జంక్షన్ దగ్గర కారు పల్టీ కొట్టి బోల్తా పడిన ప్రమాద ఘటనలో ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి. హైదరాబాద్ నుంచి అచ్చంపేటకు వస్తుండగా అదుపుతప్పి కారు బోల్తా పడింది. ఈ సంఘటనలో ఇద్దరు గాయపడ్డారు. అచ్చంపేటకు చెందిన ఓ వ్యక్తి హైదరాబాద్ వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలి...


### నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగంగా జరపాలి...

### పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష...



ధర్మారం(ఆకాంక్ష న్యూస్) :
కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులను పూర్తి చేయాలని అలాగే రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగంగా జరపాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. ఈ సందర్భంగా ధర్మారం మండలంలోని దొంగతుర్తి. ఖీలవనపర్తి. శాయంపేట. నంది మేడారం గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఖీల వనపర్తి గ్రామంలో పల్లె దవాఖన నంది మేడారం పీహెచ్ సీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే మిల్లులకు తరలించేందుకు అవసరమైన వాహనాల సంఖ్య పెంచడం జరుగుతుందని రైస్ మిల్లులు, కొనుగోలు కేంద్రాల వద్ద ఎక్కడ హమాలీల కొరత రాకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే దాన్యం తేమ శాతం వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రికార్డు చేయాలని సూచించారు. అలాగే కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులను పూర్తి చేయాలని ఆదేశించారు. దీంతో పాటు ఖీలవనపర్తి పల్లె దవాఖానను పరిశీలించి అక్కడ సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ సీ రిజిస్ట్రేషన్ ను పరిశీలించి ప్రతి గర్భిణి వివరాలను తప్పనిసరిగా రికార్డులో నమోదు చేయాలని ఆయన సూచించారు. అలాగే దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అవసరమైన మందులను పంపిణీ చేయాలని కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు.

## వడదెబ్బతో గిరిజన కూలి మృతి...




హైదరాబాద్ (ఆకాంక్షన్యూస్) : నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండలం నాగులపల్లి తండాకు చెందిన గురుమియా నాయక్ అనే వ్యక్తి తన భార్య పిల్లలతో కలిసి పొట్టకూటి కోసం హైదరాబాద్ కు వలస వెళ్లి కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే మూడు రోజుల క్రిందట పనిచేస్తుండగా ఎండ దెబ్బ తగలడంతో వెంటనే ఆసుపత్రిలో చేర్పించారు. అప్పటి నుండి చికిత్స పొందుతున్న గుర్మీయా బుధవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య కుమారుడు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఏమాత్రం రక్షణ లేదు...

- **ప్రజా పాలన ప్రభుత్వమే అయితే.. ప్రభుత్వ మహిళా వైద్యాధికారిపై దౌర్జన్యం చేసిన వైద్యులు, నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి...**
- **టీఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ముఖ్య నేతలు తోడేటి శంకర్ గౌడ్, ఈదునూరి నర్సింగ్ డిమాండ్...**

గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :
గోదావరిఖనిలోని శ్రీ మమత హాస్పిటల్ ను తనిఖీ చేయడం కోసం వచ్చిన పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ డీఎంహెచ్ఓ అధికారి అన్న ప్రసన్న కుమారి విధులకు ఆటంకం కలిగించి. స్థానిక ప్రజా ప్రతినిధి అండ దండలతో.. మహిళ ప్రభుత్వ వైద్య అధికారిని పట్ల దురుసుగా ప్రవర్తించి దౌర్జన్యం చేయడం పట్ల తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని పార్టీ రాష్ట్ర నాయకులు తోడేటి శంకర్ గౌడ్, ఈదునూరి నర్సింగ్ లు అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గోదావరిఖని శ్రీ మమత హాస్పిటల్ లో అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ ను గుట్టు చప్పుడు కాకుండా నిర్వహిస్తున్నారని అందిన సమాచారం మేరకు పెద్దపల్లి జిల్లా మెడికల్ హెల్త్ అధికారి అన్న ప్రసన్న కుమారి హాస్పిటల్ తన తనిఖీకి వచ్చిన సమయంలో ఒక మహిళ అధికారి అని చూడకుండా ఇష్టానుసారంగా దుర్భషాలాడుతూ.. చంపుతామంటూ బెదిరిస్తూ రెండు గంటల వరకు రూమ్ లో నిర్బంధించి భయ భ్రాంతులకు గురిచేసిన హాస్పిటల్ నిర్వాహకులు, వైద్యులపై, ఇతర నాయకులపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ పక్షాన ఒక ప్రకటనలో వారు డిమాండ్ చేశారు.

## గాలి దుమారానికి కొట్టుకుపోయిన ఇంటిపై కప్పు



మంథని(ఆకాంక్ష న్యూస్) : మంథని పట్టణంలోని రాఘవ నగర్ లో గాలి దుమారానికి ఇంటి పై కప్పు రేకులు కొట్టుకుపోయి రోడ్డుపై పడ్డాయి. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఇంటి పైకప్పు రేకులు రోడ్డుపై పడడంతో విద్యుత్ లైన్లు దెబ్బతిన్నాయి. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## వైద్య అధికారినిపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి....

### ఘటనకు కారకులైన వైద్యులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి...



గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :
పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారిని అన్న ప్రసన్న కుమారిపైన జరిగిన దాడిని ఖండిస్తూ ఆ దాడిలో పాల్గొన్న గోదావరిఖని ప్రముఖ వైద్యులు హాస్పిటల్ నిర్వాహకులపైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని మాదిగ మిత్రమండలి, మాదిగ హక్కుల దండోరా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు.జిల్లా వైద్యాధికారిని ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ కి నివేదిక సమర్పించి కలెక్టర్ ఆదేశానుసారం హాస్పిటల్ సందర్శించడం కోసం వస్తే లింగ నిర్ధారణ స్కానింగ్ రూమ్ తాళం పెట్టిన హాస్పటల్ యజమాన్యం ఒక్క జిల్లా డీఎంహెచ్ఓ అధికారికే మర్యాద లేని హాస్పటల్ నిర్వాహకులు ఒక దళిత మహిళ అని చిన్న చూపు చూస్తూ స్కానింగ్ రూమ్ తాళాలు కూడా తీయని హాస్పిటల్ యాజమాన్యం వెంటనే స్థానిక ఎమ్మార్వో పిలిపించి తన ఆధ్వర్యంలో జిల్లా అధికారి హాస్పటల్ సిబ్బంది తాళాలు పగలగొట్టడం జరిగిందన్నారు దాంట్లో బయటపడ్డ స్కానింగ్ బాగోతాలు జీర్ణించుకోలేని హాస్పిటల్ యజమాన్యం తనపై దాడి చేయడం కాకుండా స్థానిక మమత హాస్పిటల్ యజమాన్యం డాక్టర్ నాగిరెడ్డి,పిల్లల డాక్టర్ క్యాస శ్రీనివాస్, స్థానిక మాజీ మేయర్ రాహుల్ హాస్పిటల్ స్థానిక ప్రజా ప్రతినిధి అనిల్ కుమార్ మాజీ ఒక దళిత మహిళను చూడకుండా బెదిరించడం ఇది సిగ్గుమాలిన చర్య అని అన్నారు.దీనిపైన చట్టపరంగా ఈ డాక్టర్ల పైన చర్య తీసుకొని వారి ఆస్పటల్ సీజ్ చేయాలని దీనికి మద్దతుగా వచ్చిన ప్రజాప్రతినిధుల పైన చట్టపరమైన చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దళిత మహిళ అయినా తనకు వయసుకు విలువ లేకుండా డాక్టర్లు ప్రజా ప్రతినిధులు బెదిరించి స్థానిక శాసనసభ్యులు అభివృద్ధి బాటలు నడుస్తే తనను తనను ఇబ్బంది పెడుతూ ప్రజలు తప్పుదోవ పట్టిస్తున్న నాయకులపైన కాంగ్రెస్ పార్టీ పెద్దలు చర్య తీసుకోవాలని దీని బాధులైన వారిపైన మహిళ డిహెచ్ఎం అధికారి పైన పెట్టిన కేసును ఎత్తివేయాలి వీరిపైన చట్టపర చర్య తీసుకోవాలని అన్నారు.అలాగే నాగిరెడ్డి, శ్రీనివాస్ పైన ఎస్సీ ఎస్టీ కాంట్రాక్ట్ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో మాదిగ మిత్రమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి పాపయ్య మాదిగ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్లూరి శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పల్లె బాబు మాదిగ మాది హక్కుల దండోరా జిల్లా నాయకులు మైస రవీందర్ మాదిగ గొట్టే తిరుపతి నగేష్ రాములు ఈదునూరు కొమరయ్య మాటూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు

## పిడుగు పాటుకు 25 గొర్రెలు మృత్యు వాత



అచ్చంపేట(ఆకాంక్ష న్యూస్) :
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని మన్నేవారిపల్లి గ్రామంలో బుధవారం కురిసిన అకాల వర్షానికి సమీపంలోని ఎస్ ఎల్,బిసి.సి పాయింట్ గుండం దగ్గర పిడుగు పాటుకు గుర్రై గొర్రెలు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం జక్కుల,సాయిలుకు సంబంధించిన 25 గొర్రెలు మృతి చెందాయి. సంబంధిత అధికారులు బాధితున్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని స్థానిక గ్రామ ప్రజలు అధికారులను కోరారు.ప్రైవేట్ ఆస్పత్రి వైద్యులను కాపాడేందుకు ప్రయత్నాలు చేస్తున్న కాంగ్రెస్ నేతలు...

# పుదిచ్చేరి రాష్ట్రాన్ని పర్యావరణ పరిరక్షణ ప్రదేశంగా తీర్చిదిద్దుతాం...

### ప్రపంచ పర్యావరణ సంస్థను అభినందించిన పుదుచ్చేరి ముఖ్యమంత్రి రంగస్వామి



పుదుచ్చేరి(ఆకాంక్ష న్యూస్) : పుదుచ్చేరి ముఖ్యమంత్రి సీనియర్ రాజకీయ నాయకులు రంగస్వామి పుదుచ్చేరిలో స్వగృహంలో ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పర్యావరణ జీవజాతి సంరక్షణ కోసం మన ప్రపంచ పర్యావరణ సమస్య చేస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ రోజులలో ఇటువంటి సమస్యను చూడడం చాలా ఆశ్చర్యంగా ఉందని ఆయన ఆశ్చర్యను వ్యక్తపరిచారు ఈ భూమి మీద జీవజాతిని వృక్షజాతిని మానవజాతిని జంతు జాతిని జీవవైవిధ్యాన్ని కాపాడటమే లక్ష్యంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులను చైతన్య పరుస్తూ ప్రపంచ పర్యావరణ సంస్థ పర్యావరణ పరిరక్షణ ఏకమవుదాం రండి అన్న ఏకైక నినాదంతో పని చేయడం నిజంగా ఎంతో గొప్ప విషయం అన్నారు ఇటువంటి సమస్యతో కలిసి మా ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు భవిష్యత్తులో పుదిచ్చేరి కేంద్ర పాలిత రాష్ట్రాన్ని పర్యావరణ పరిరక్షణ అనుకూలమైన ప్రదేశంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ రికగ్నేషన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ గౌరవ చైర్మన్ తమ్మినేని సత్యనారాయణ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రతి పాఠశాల విద్యార్థి ప్రపంచ పర్యావరణ సంస్థ చెబుతున్న సూత్రాలను తప్పకుండా పాటించడానికి మీ ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవాలని అందుకోసం ప్రతి విద్యార్థి కనీసం తన పాఠశాల విద్య కాలంలో కనీసం 10 మొక్కలు నాటాలని వాటిని పరిరక్షించాలని అన్ని వేదికల మీద పర్యావరణానికి అనుకూలమైన విద్యార్థులను తయారు చేయాలని అందుకు పుదుచ్చేరి ప్రభుత్వం సంపూర్ణ సహయ సహకారాలు అందించాలని పుదుచ్చేరి భారతదేశంలోనే ప్రపంచంలోనే ఎంతో సుందరమైన ప్రదేశం ప్రతి సంవత్సరం లక్షలాది మంది పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శిస్తారు ప్రతి పర్యాటకుడు పర్యాటకురాలు కనీసం ఒక మొక్కను నాటి అందమైన మన పుదిచ్చేరిని నిర్మించాలని అందుకోసం ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు ముఖ్యంగా ప్రతి ఒక్కరు ప్రపంచ పర్యావరణ సంస్థ కలిసినడవాలని కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎన్ రంగస్వామి మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ కోసం మన ప్రపంచ పర్యావరణ సంస్థ దేశంలో రాష్ట్రంలో ప్రపంచంలో ఏ సమస్త చేయలేనని కార్యక్రమాలు నిర్వహిస్తూ లక్షలాది మొక్కలు నాటుతూ వేలాది కార్యక్రమాలు టాక్స్ ఫైలింగ్ ఇండియా సంస్థ చైర్మన్ చల్లూరి శ్రీనివాస్ సహకారంతో నిర్వహిస్తూ ప్లాస్టిక్ వ్యతిరేకంగా దాదాపుగా రెండు నుంచి ఐదు లక్షల క్లాస్ బ్యాగులను పంచిపెట్టి ప్రతి విద్యార్థి ప్రతి ఒక్కరు తమ విద్యార్థి దశలో తమ పుట్టినరోజు తమ వివాహ దినోత్సవ వేడుకలలో తమ పూర్వీకులు చనిపోయిన వర్ధంతి దినోత్సవాల్లో మొక్కలని బహుమతులుగా సమర్పించాలని అందుకోసం ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న అన్ని కార్యక్రమాలు నిస్వార్ధంగా ప్రతి ఒక్కరు ముందుకు నడిపించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ పాండిచ్చేరి రాష్ట్ర కోఆర్డినేటర్ సురేష్ తదితరులు పాల్గొని ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు దేశం కోసం భవిష్యత్తు తరాల కోసం భూగోళం సంరక్షణ కోసం జరుగుతున్నాయని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రధాన కార్యదర్శి నిఖిల్ కోశాధికారి రిజ్వాన్ మరియు సహాయ కార్యదర్శి రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొని సందర్భంగా ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు

# పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన కృష్ణవేణి విద్యార్థులు...

### విద్యార్థులను అభినందించిన పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి...






గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి విద్యాసంస్థల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. శ్రీనిలయ 578, కార్తిక 571, వైష్ణవి 568, 568, మార్కులు సాధించగా 20 మందికి పైగా విద్యార్థులు 550 మార్కులను సాధించారు. అలాగే 78 మంది విద్యార్థులు 500-549 మార్కులను సాధించారు. వీరితో పాటు 53 మంది విద్యార్థులు 450-499 మార్కులు, 19 మంది విద్యార్థులు 400-449 మార్కులను సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ...పదో తరగతి పరీక్ష ఫలితాల్లో చరిత్ర తిరగ రాయడం అంటే అది కృష్ణవేణి విద్యా సంస్థకే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించడం చాలా సంతోషకరం అని తెలియ జేస్తూ, విద్యార్థుల చదువు కోసం అహర్నిశలు కష్టపడినటు వంటి కృష్ణవేణి విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, రామకృష్ణ సత్యనారాయణ, శైలజ, ఉపాధ్యాయ బృందంను అభినందించారు.






## ప్రైవేట్ ఆస్పత్రి వైద్యులను కాపాడేందుకు ప్రయత్నాలు చేస్తున్న కాంగ్రెస్ నేతలు...

**బీఆర్ఎస్ పార్టీ నాయకులు నీరటీ శ్రీనివాస్**



గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : పెద్దపల్లి జిల్లా ప్రధాన వైద్య అధికారిణికే రక్షణ లేదని,కాంగ్రెస్ నేతలు ఒక ప్రైవేట్ ఆసుపత్రిని ఒక డాక్టర్ ను కాపాడేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు నీరటీ శ్రీనివాస్ ఒక్క ప్రకటనలో ఆరోపించారు. జిల్లా అధికారిణి పైగా దళిత మహిళా అని చూడకుండా నానా దుర్భాషలతో, దూషించడం నాకు ప్రాణహాని ఉందని అ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేసే వరకు పరిస్థితి వెళ్లడం సిగ్గుచేటని అన్నారు.గతంలో ఎప్పుడూ ఇలాంటి ఘటనలు చూడలేదని దళిత కాంగ్రెస్ నాయకులే దళిత మహిళా అధికారిణి వేధించటం శోచనీయమని అన్నారు.. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఉద్యోగులకు న్యాయం చేయాలని చూస్తూ ఊరుకుంటే భవిషత్ లో ఇంకో అధికారికి కూడా ఇలాంటి పరిస్థితి వస్తుందని తెలిపారు. నీజయితిగా పని చేసే అవకాశం కల్పించాలని డీఎంహెచ్ఓ పై పెట్టిన అక్రమ కేసులను కాంగ్రెస్ నాయకులు ఉపసంహరుంచుకోవాలని డిమాండ్ ఒక్క ప్రకటనలో డిమాండ్ చేశారు.


## మానవత్వం చాటుకున్న మంత్రి శ్రీధర్ బాబు






మంథని (ఆకాంక్ష న్యూస్) : మహదేవ్ పూర్ మండలం బొమ్మాపూర్ క్రాస్ రోడ్డు వద్ద బుధవారం సాయంత్రం జరిగిన రహదారి ప్రమాదంలో గాయపడ్డ పలువురిని తన స్కార్పియో వాహనంలో ఆస్పత్రికి తరలించి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మానవత్వాన్ని చాటుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు.

## మంథనిలో గాలి దుమారం బీభత్సం





మంథని(ఆకాంక్ష న్యూస్) : పెద్దపల్లి జిల్లా మంథనిలో బుధవారం రాత్రి గాలి దుమారం సృష్టించిన బీభత్సానికి జనం అతలాకుతులమయ్యారు. గాలి దుమారంలో రాఘవులు నగర్ లోని ఓ ఇంటి పైకప్పు రేకులు ఎగిరిపోయి రోడ్డుపై పడ్డాయి. ఓడేడు ఆటో స్టాండ్ వద్ద చెట్టు విరిగి స్తంభంపై పడడంతో విద్యుత్ లైన్లు తెగిపడ్డాయి. పోస్ట్ ఆఫీస్ సమీపంలోని చెట్టు విరిగి పడడంతో కార్యాలయం వెనుక భాగం రేకులు ధ్వంసమయ్యాయి. కూరగాయల మార్కెట్, బోయిన్ పేట తో పాటు పలు ప్రాంతాల్లో చెట్లు విరిగి రోడ్లపై పడడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మంథని మండలం ఎగ్లాస్పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని శాస్త్రులపల్లిలో వర్షంతో కూడిన గాలులకు రాజేశం, సందీప్ ల ఇంటి పైకప్పు రేకులు ధ్వంసమయ్యాయి. గాలి దుమారానికి పలుచోట్ల స్తంభాలు విరగడంతో లైన్లు దెబ్బతిని విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. మంథని పురపాలక సంఘము పరిధిలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ పర్యవేక్షణలో సిబ్బంది విరిగిపడ్డ చెట్లను తొలగించగ విద్యుత్ అధికారులు లైన్లను మరమ్మత్తులు చేశారు.

## నరమేధానికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి..

**బిజేపీ కార్యకర్త బుర్ర నరేష్ గౌడ్**



జ్యోతినగర్. గోదావరిఖని (ఆకాంక్షన్యూస్) : జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం పర్యాటక కేంద్రంపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఉగ్రదాడిలో ప్రాణాలు విడిచిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని బిజేపీ కార్యకర్త గోదావరిఖని ఎన్టీపీసీకి చెందిన బుర్ర నరేష్ గౌడ్ కోరారు. జమ్మూకశ్మీర్ లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ఉగ్రవాదులు నరమేధానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

## రైల్వే టెర్మినకు వసతుల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం...

### ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో భారీ ధర్నా

హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :తాను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు అనుమతులు పొంది శంకుస్థాపన జరిగి చర్లపల్లి రైల్వే టెర్మినలను 450 కోట్లతో నిర్మించి భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి చేతుల మీదుగా ప్రారంభించి మూడు నెలలు పూర్తి అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం, జిహెచ్ఎంసి, ఆర్టీసీ కనీసం వీధిలైట్లు కూడా ఏర్పాటు చేయకుండా , బస్సుల సంఖ్య పెంచకుండా, ఇతర డిపోల నుంచి బస్సులు నడపకుండా, స్టేషన్ కు దారి అని సైన్ బోర్డులు కూడా పెట్టకుండా, రైల్వే ప్రయాణికులకు పలు ఇబ్బందులు కలిగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపడుతూ నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు అనుమతులు పొంది శంకుస్థాపన జరిగి చర్లపల్లి రైల్వే టెర్మినలను 450 కోట్లతో నిర్మించి భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి చేతుల మీదు గా ప్రారంభించి మూడు నెలలు పూర్తి అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం, జిహెచ్ఎంసి, ఆర్టీసీ కనీసం వీధిలైట్లు కూడా ఏర్పాటు చేయకుండా , బస్సుల సంఖ్య పెంచకుండా, ఇతర డిపోల నుంచి బస్సులు నడపకుండా, స్టేషన్ కు దారి అని సైన్ బోర్డులు కూడా పెట్టకుండా, రైల్వే ప్రయాణికులకు పలు ఇబ్బందులు కలిగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపడుతూ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పల్ మాజీ శాసనసభ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో భారీ ధర్నా చర్లపల్లి లో జరిగింది . సీనియర్ బిజెపి నాయకులు రైల్వే టర్మినల్ సలహా మండే మండల సభ్యులు డివిజన్ అధ్యక్షులు ఆ పై స్థాయి నాయకులు వివిధ మూర్ఛాల కార్యకర్తలు పాల్గొన్నారులో జరిగింది . సీనియర్ బిజెపి నాయకులు రైల్వే టర్మినల్ సలహా మండే మండల సభ్యులు డివిజన్ అధ్యక్షులు ఆ పై స్థాయి నాయకులు వివిధ మూర్ఛాల కార్యకర్తలు పాల్గొన్నారు



మాజీ శాసనసభ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో భారీ ధర్నా చర్లపల్లి లో జరిగింది . సీనియర్ బిజెపి నాయకులు రైల్వే టర్మినల్ సలహా మండే మండల సభ్యులు డివిజన్ అధ్యక్షులు ఆ పై స్థాయి నాయకులు వివిధ మూర్ఛాల కార్యకర్తలు పాల్గొన్నారులో జరిగింది . సీనియర్ బిజెపి నాయకులు రైల్వే టర్మినల్ సలహా మండే మండల సభ్యులు డివిజన్ అధ్యక్షులు ఆ పై స్థాయి నాయకులు వివిధ మూర్ఛాల కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 30:కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బుధవారం మూసాపేట్ రాయల్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నియోజకవర్గ పరిధిలోని ఏ, బి బ్లాక్ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షుల ఎంపిక కోసం పిసిసి పిలుపుమేరకు ఇన్చార్జి లిబండి రమేష్లిఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఆయా పోస్టులకు ఆశావహుల నుండి నియోజకవర్గ అబ్జర్వర్ పారిజాత రెడ్డి జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. దరఖాస్తుల వడపోత అనంతరం అర్హులైన వారిని పార్టీ పట్ల సిన్సియార్టీని సీనియార్టీని పరిగణలోకి తీసుకొని నియమించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి అబ్జర్వర్ పారిజాత రెడ్డి జిల్లా మాట్లాడుతూ ప్రభుత్వ%శీ% అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ అభివృద్ధి పట్ల కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. మల్కాజ్గిరి పార్లమెంటు ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు 24 గంటలు అందుబాటులో ఉంటామని ఒక్క ఫోన్ కాల్ ద్వారా ప్రజలు తమ సమస్యలను తెలియ జేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయ కులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, %అంబఱ% నాయకులు, మైనారిటీ నాయకులు, %ంఎ% సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్న భారతజాతి ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ మనవడు సంభాజిరాజే ఛత్రపతి







ఐ ఎన్ బి టైమ్స్ శ్రీకాళహస్తి ఏప్రిల్ 30:ముందుగా వారికి మాజీ శాసనసభ్యులకు బియ్య పు మధుసూదన్ రెడ్డి,మాజీ దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి ప్రత్యేక రాహు కేతు పూజ, స్వామి అమ్మవార్ల దర్శనానం తరం వేద పందితులచే ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం శ్రీకాళహస్తికే ప్రఖ్యాతిగాంచిన కలంకారి కండువాను కప్పి వినాయక స్వామి ప్రతిమను అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షుడు సురా సురేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు పఠాన్ ఫరీద్,తిరుపతి జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ సిరాజ్ భాష,కంఠ ఉదయ్ కుమార్, అస్లాం, జీవీకే రెడ్డి, సోషల్ మీడియా ప్రసిడెంట్ జై కృష్ణారెడ్డి, స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్ కార్తిక్ యాదవ్, రవి, సతీష్, సూర్య,యాకూబ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్‌ప్లోజివ్ ఘటనలో కోటి పరిహారం

**కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామన్న కంపెనీ**

హైదరాబాద్,ఏప్రిల్30 యాదాద్రి భువనగిరి జిల్లాలో నిన్న జరిగిన భారీ పేలుడు ఘటనలో ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోవడం విషాదం రేపింది. దీంతో మృతుల కుటుంబాలకు ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీ పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారంగా ఇవ్వనున్నట్లు వెల్లడించింది. అలాగే, బాధిత కుటుంబంలో ఒకరికి కంపెనీలో శాశ్వత ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చింది. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం, వేతనంతో కూడిన సెలవులు ఇచ్చేలా కంపెనీ అంగీకరించింది. యాదాద్రి జిల్లాలోని మోటకొండూరు మండలం కాటేపల్లిలో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ లోని 18ఏ బ్లాక్ భవనంలో మంగళవారం సాయంత్రం భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ పేలుడు ధాటికి భవనం కుప్పకూలి పోయింది. క్వారీల్లో వినియోగించే బాంబుల ముడిసరకును ఈ పరిశ్రమలో తయారు చేస్తారు. ఘటన సమయంలో భవనంలో మొత్తం తొమ్మిది మంది కార్మికులు ఉండగా.. ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. క్షతగాత్రులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

## సింగిల్ బెంచ్ ఉత్తర్వులు రద్దుచేయం

**టిజిపిఎస్సీ పిటిషన్‌పై హైకోర్టు స్పష్టీకరణ**



హైదరాబాద్,ఏప్రిల్30 తెలంగాణలో గ్రూప్-1 నియామకాలను తాత్కాలికంగా నిలిపి వేయాలంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. గ్రూప్ 1 వ్యవహారంపై టీజీపీఎస్సీ అప్పీల్‌పై హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులును రద్దు చేయాలంటూ టీజీపీఎస్సీ పిటిషన్ దాఖలు చేయగా.. అందుకు సీజే ధర్మాసనం నిరాకరించింది. సింగిల్ బెంచ్‌లో విచారణ దృష్ట్యా జోక్యం చేసుకోలేమని సీజే ధర్మాసనం స్పష్టం చేసింది. అనంతరం విచారణను గురువారానికి వాయిదా వేసింది. గ్రూప్ 1 మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. మెయిన్స్ పరీక్షల మూల్యాంకనం సరిగా చేయలేదని, పరీక్ష కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని పిటిషనర్లు ఆరోపించారు. దీనిపై ఇటీ-వల విచారణ చేపట్టిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు ధర్మాసనం.. నియామకాలు తాత్కాలికంగా నిలిపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ధ్రువపత్రాల పరిశీలన చేసుకునేందుకు మాత్రం అవకాశం కల్పించింది. అయితే, ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ టీజీపీఎస్సీ సీజే ధర్మాసనంలో పిటిషన్ దాఖలు చేసింది.

## సంపాదకీయం

# కార్మికుల స్వేదానికి వెలకట్టని చట్టాలు !

మేడే అనగానే గుర్తుకు వచ్చేది కార్మిక వర్గమే. వారు లేనిదే పరిశ్రమలు లేవు..జీవనం లేదు.. అయినా ఏటా మేడేలు జరుపుకుంటున్నా వారిని ఆదరించే తీరులో మాత్రం చిత్తశుద్ధి కానరావడం లేదు. వారిని నేటికి బానిసలు గానే చూస్తున్న తీరు దారుణం. కార్మిక వర్గాన్ని అక్కున చేర్చుకోవాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. చట్టాలు పరిశ్రమల యాజమాన్యాలకు చుట్టాలుగా మారుతున్నాయి. కనీస వేతనాలు, అమలు కావడం లేదు. పనిదినాలు, పనిగంటలు అన్నవి లేకుండా పోతున్నాయి. దేశంలో కార్మికులను అణచివేసే రాక్షస యాజమాన్యాలకే ప్రభుత్వాలు అండగా ఉంటున్నాయి. వారికి ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్న కారణంగా, కార్మికసంక్షేమం అన్నది మేడిపండు చందంగా మారింది. కార్మికుల పోరాటాల్లో నుంచి మేడే పుట్టినా...నిత్యం వారికే అన్యాయం జరుగుతోంది. వారినే యాజమాన్యాలు చులకన చేస్తున్నాయి. ఏటా మేడేలు జరుపుకుంటున్నా స్వేదం చిందిస్తున్న కార్మికులను ఇంకా బానిసలుగా చూస్తున్న ఘటనలు కోకొల్లలు. ముఖ్యంగా కార్పోరేట్ రంగం విస్తరించిన తరవాత కార్మికుల జీవితాలకు, జీతాలకు విలువ లేకుండా పోయింది. ప్రధానంగా పనిదినాలు, పనిగంటలు అన్నవి మృగ్యం అయ్యాయి. నిబంధనల మేరకు అనే పద్దతి పోయింది. కంపెనీల నిబంధనల మేరకు పనిచేయాల్సి వస్తోంది.

కార్మికచట్టాలు అన్నీ చూడడానికి ఉన్నా, అమలు మాత్రం కావు. ఏవైనా ఫిర్యాదులు చేసినా పట్టించుకోరు. ఇకపోతే శ్వేదం చిందిస్తూ మిద్దెలు,మేడెలు కడుతున్నా..వారికి కనీసం గూడు ఉండడం లేదు. వారి పిల్లలకు చదువూసంధ్యా దక్కడం లేదు. వ్యవసాయం నుంచి అన్నిరంగాల్లో వారి చెమట లేకుండా ఏ పనీ జరగడం లేదు. సర్వసంపదలు సృష్టించే శ్రామికవర్గం అన్నది గుర్తింపు లేకుండా పోయింది. శ్రమజీవులు ప్రపంచ వ్యాప్తంగా తమ సత్తా ఏమిటో చాటారు.కార్మికులు తమ స్వేదాన్ని రక్తంగా చిందించి లాభాలు తెచ్చి పెడుతున్నా, నేటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదు.ఎన్నో పోరాటాల ద్వారా కార్మిక హక్కులు సాధించుకున్నా.. నేటికీ అవి అమలు కావడం లేదు. 8 గంటల పని హక్కు కోసం ఆనాటి ప్రభుత్వాల మెడలు వంచి పని గంటల హక్కు సాధించారు. తమ హక్కుల సాధన కోసం వందలాది మంది ప్రాణాలు అర్పించారు. పని ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు ఉండడం లేదు. తమ డిమాండ్లపై నినదించిన వారిని తక్షణం ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారు. ఉద్యోగాలు తొలగించినా... నోటీసులు ఇవ్వకున్నా కార్మిక సంక్షేమ శాఖ చూసీచూడనట్లుగా ఉంటోంది. ఇకపోతే మరీముఖ్యంగా ఆడవాళ్లు వేధింపులు ఎదుర్కోవాల్సి వస్తోంది. తమపై అధికారులు వారిని సెక్స్ బానిసలుగా చూస్తున్నారు. ఇది చాలా తీవ్రమైన విషయం దీని ఇంకా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలాగే కార్మికుల పిల్లలకు విద్యా,ఉద్యోగ సౌకర్యాల కల్పన లేదు. వారికి ఆరోగ్య సమస్యలపై పెద్దగా స్పందించడం లేదు. అలాగే అర్థాంతరంగా కంపెనీలను, సంస్థలను మూసేసి కార్మికలు నోట్లో మట్టికొడుతున్నా కార్మిక చట్టాలు పనిచేయడం లేదు. నేటికీ ఇంకా ఫ్యూడల్ భావాల నుంచి యాజమాన్యాలు బయటపడడం లేదు. మారిన ప్రపంచ పటంలో మారుతున్న కాలంలో ఇంకా కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటూనే ఉన్నారు. కార్మికులను అణచివేసేందుకు యాజమాన్యాలు కొత్తకొత్త పద్దతులను అనుసరిస్తున్నాయి. యాజమాన్యాలకు వత్తాసు పలికే బూర్జువా విధానాలను ప్రభుత్వాలు విడనాడాలి. అప్పుడే మేడేకు సార్థకత చేకూరుతుంది. పారిశ్రామికీకరణ తరవాత కూడా మార్పులు రావడం లేదు. కార్మికులకు హక్కులు లేకుండా చేస్తున్న యాజామన్యాలకు అనుగుణంగా చట్టాలు తీసుకుని రావడం దారుణం. ఈ పరిస్థితులనుంచి బయటపడాలి. పక్కాగా శ్రామిక చట్టాలు అమలు చేసి వారికి అండగా నిలవాలి. కార్మిక హక్కులు, పోరాటాలు, త్యాగంతోనే సాధ్యం అయ్యాయి. కానీ ప్రభుత్వాలు కార్పోరేట్ కంపెనీల మోచేతి నీళ్ల తాగుతూ..కార్మికులకు ద్రోహం చేస్తున్నాయి. ఇవాళ మనం చూస్తున్న ఈ ప్రపంచం, అభివృద్ధి అంతా కూడా కార్మికుల శ్వేదం చిందిస్తేనే సాధ్యం అయ్యిందన్న విషయం మరచిపోతున్నాం. కార్మికవర్గం లేకుంటే తమకు పురోగతి లేదన్న భావనలో లేరు. పారిశ్రామిక విప్లవం ప్రారంభదినాల్లో కార్మికులను బానిసల వలే పని చేయించారు. కార్మికులు రోజుకు 16 నుంచి 20 గంటల వరకు పని చేసేవారు. అయితే చైతన్యం పెరగడంతో మెల్లగా 19వ శతాబ్దం ప్రారంభం నుంచి కార్మికులు తిరుగుబాట్లు ప్రారంభించారు. ఆనాడు కార్మికులకు ఎటువంటి భద్రత గాని, సౌకర్యాలు గాని వుండేవి కాదు. ఫ్యాక్టరీల్లో గాలి, వెలుతురు సౌకర్యాలు మృగ్యం. కార్మికులకు యంత్రాల నుండి రక్షణ లేదు. తరచుగా ప్రమాదాలకు గురై మరణించే వారు. కార్మికులు అమానుష శిక్షలకు గురవుతుండేవారు. కార్మికులు తమ పీడనకు వ్యతిరేకంగా యంత్రాలను ధ్వంసం చేసేవారు. ఈ విధ్వంసకాండ బ్రిటన్‌లో ప్రారంభమైంది. యంత్రాలను విచ్ఛిన్నం చేసేవారికి మరణశిక్ష విధిస్తూ బ్రిటన్‌లో చట్టం చేసారు. ఈ దుస్థితి నుంచి బయట పడడానికి పోరాటం సల్పడం ఒక్కటే మార్గమని కార్మికవర్గం అర్థం చేసుకుంది. కార్మిక వర్గం చైతన్యవంతంగా వున్న దేశాల్లో ట్రేడ్ యూనియన్ల నిర్మాణం ప్రారంభ మైంది.ఫిలడెల్ఫియా నగరంలో 'మెకానిక్స్ యూనియన్' పేరుతో కార్మిక సంఘాన్ని స్థాపించారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ దేశాల్లో కార్మికులు సంఘాలను నిర్మించుకొని పోరాటాలు సాగించారు.

బుధవారం 30-4-2025

# సింగరేణి కార్మికుల శ్రమదోపిడీ

### కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుకు డిమాండ్



కొత్తగూడెం,ఏప్రిల్30 మేడే అనగానే తెలంగాణలో సింగరేణి, ఆర్టీసీ కార్మికులే గుర్తుకు వస్తారు. అనేక సంస్థలు ఉన్నా ఈ రెండు సంస్థల్లో కార్మికులకు ఇంకా న్యాయం జగాల్సి ఉంది. శ్రమదోపిడీకి గురవుతున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేసి ఆ వ్యవస్థనే రద్దు చేస్తామని ఇచ్చిన హామీ అమలు చేసి వారి సంక్షేమంపై దృష్టి పెట్టాలి. శ్రమదోపిడీకి గురవుతున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులను ఆదుకుని వారికి ఉద్యోగ భరోసా కల్పించాలి. కేంద్ర ప్రభుత్వంతో సమానంగా ఉద్యోగులకు వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చారు కనుక కోల్ ఇండియాలో జరిగిన ఒప్పందాలను సింగరేణిలో అమలు చేయాల్సి ఉంది. ప్రధానంగా సింగరేణి కార్మికుల వల్లనే ఇవాళ బొగ్గు ఉత్పత్తి జరిగి విద్యుత్ రంగానికి కీలక భూమికను నిర్వహిస్తున్నారు. వీరు లేకుంటే థర్మల్ పవర్ లేదన్నది గుర్తించాలి. వృత్తిగతంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇందులో ఆరోగ్య సమస్య అతి ప్రధానమైనది. బొగ్గుబావుల్లో దిగి తమ ప్రాణాలను పణంగా పెట్టి బొగ్గును వెలికి తీస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వారి పోరాటం మరువలేనిది. ప్రపంచ కార్మిక దినోత్సవం స్ఫూర్తితో కార్మికులు మరింతగా ఉత్పత్తి క్షేత్రంలో పనిచేసేలా ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉంది. సింగరేణి యాజమాన్యం వేతన ఒప్పందాలను, కార్మిక చట్టాలను అమలు చేయకుండా కార్మిక హక్కులను కాలరాస్తుందన్న విమర్శలు ఉన్నాయి. అలాంటివి లేకుండా ఆదాయ వనరుగా ఉన్న కార్మికులను ఆదుకోవాల్సి ఉంది. కోల్ బెల్ట్‌లో గెలిచిన ఎంపీలు సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ముందు నిలబడాలి. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాల్సి ఉంది. సింగరేణిలో కొత్త బావులు విస్తరస్తామని, ఉపాధి పెంచుతామని, కార్మిక హక్కుల కాపాడుతామని ఇచ్చిన హామీలు అమలు కావాల్సి ఉంది.అలాగే వారసత్వ ఉద్యోగాలు ఇంకా అందని ద్రాక్షగా మిగిలింది. సింగరేణిలో పనిచేసి బయటకు వచ్చిన కార్మికులు మళ్లీ ఏ పనీ చేయలేని స్తాయిలో నిసత్తువ కలిగి ఉంటారు. వారిని ఉత్పాదక శక్తిగా గుర్తించి ఆదుకోవడంలో ప్రభుత్వాలు ఉదారంగా వ్యవహరించి ఆదుకోవాలి. కొత్త బొగ్గుబావుల విస్తరణతోనే ఉద్యోగాలు సృష్టించ బడతాయి. అప్పుడే సింగరేణి మనుగడ కొనసా గుతుంది. కార్మికుల సంక్షేమంపై సింగరేణి యాజ మాన్యం దృష్టిసారించాలి. కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే ఉత్పత్తి పెరుగుతుందని గుర్తించాలి. ఇప్పటికైనా సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది. పాలకులు సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కార్మికులు కోరుకుంటున్నారు. కోల్ ఇండియా ఒప్పందాలను అమలు చేయాలని, కార్మిక వ్యతిరేక విధానాలను యాజమాన్యం విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఊరువది..ఉపాధికోసం పరుగు

### పట్టణాల్లో భవన కార్మికులుగా జీవనం

### హోటళ్లు, పెట్రోల్ బంకుల్లో వెట్టిచాకిరీ


విజయనగరం,ఏప్రిల్30 విజయనగరం జిల్లా పేరు చెప్పగానే కార్మికులు, వలసలు గుర్తుకు వస్తాయి. జిల్లాలో ఏ గ్రామానికి వెళ్లినా వలస బాధితుల దయనీయ గాథలు వినిపిస్తారు. ఊరిలో పనిలేక ఉపాధి దొరక్క వలస పోతున్నారని, అక్కడ ఆరేడు మాసాలు మట్టి పనులు చేసి, కొద్దిగా డబ్బులు కూడబెట్టుకొని ఊరికి తిరిగి రావడం గ్రామంలో ఆనవాయితీ. ఉపాధిహామీ పథకం ద్వారా ఒక కుటుంబానికి ఏడాదికి కూడా కనీస వేతనం అమలు కావడం లేదు. ఈ నేపథ్యంలోనే జిల్లాలో రోజురోజుకీ వలసలు పెరుగుతున్నాయి. ఎక్కువమంది గ్రామంలో పనిదొరక్క వలస పోతున్నారని అనేక కుటుంబాల వారు చెబుతున్నారు. జిల్లాలో వలసల నివారణకు తగిన చర్యలు తీసుకోక పోవడంతో ఉపాధి కోసం అనేక కుటుంబాలు ఊరొదిలి వెళ్లారు. ఇల్లు గడవక అనేక కుటుంబాలు పొట్టచేత పట్టుకుని పట్టణాలకు వలస పోయాయి. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన పిల్లలను ఇళ్లకు కాపలా పెట్టి, ఉపాధి కోసం ఊరి వదిలిపోతున్న కుటుంబాలు కనిపిస్తాయి. ఉపాధిహామీ పథకం అమల్లో ఉన్నా తగిన ఆదరణ లేక జిల్లాకు వలసల బెడద పట్టుకుంది.

హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు వంటి పట్టణాల్లో పనుల కోసం వెళ్లి, అక్కడ భవన నిర్మాణ కార్మికులుగానో, ఇటుకల తయారీ బట్టీల్లోనో, ఇతర పనుల్లో కూలీలుగా పనిచేస్తున్నవారు అధికం. ఇలా జిల్లాలో ఏ మూలకు వెళ్లినా వలస బాధితులు తారసపడుతూనే ఉంటారు. వర్షపాతం బాగానే ఉన్నా, సాగునీటి ప్రాజెక్టులు లేక జిల్లాలో వ్యవసాయ పనులు రోజురోజుకు కనుమరుగవుతున్నాయి. మరోవైపు వ్యవసాయంలో యాంత్రీకరణ పెరగడం, పంట భూములన్నీ రియల్‌ఎస్టేట్‌గా మారిపోవడంతో వ్యవసాయాధారిత జిల్లాగా పేరొందిన విజయనగరం ప్రస్తుతం వలసల జిల్లాగా మారి పోయింది. దీనికి తోడు జిల్లాలో జ్యూట్, ఫెర్రోఎల్లాయిస్ పరిశ్రమలు మూతబడి వేలాది కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఈ నేపథ్యం లోనే జిల్లాలో గజపతినగరం, మెంటాడ, దత్తిరాజేరు, బాడంగి, తెర్లాం మండలాల్లో అత్యధిక కుటుంబాలు ఏటా వలస పోతున్నాయి. ఏడాదిలో ఆరేడు నెలలు పనులు చేసి, నాలుగు రూపాయలు పోగేసుకుని సొంత ఊళ్లకు రావడం పరిపాటిగా మారింది. కొంతమంది అక్కడే స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఒక్క మైదాన ప్రాంతాలే కాదు. ఇటీవల ఉపాధి లేక ఏజెన్సీలోనూ వలసలు పెరిగాయి. డిగ్రీలు, పీజీలు చేసిన గిరిజన యువతకు ఉద్యోగావకాశాలు లేకపోవడంతో పట్టణాలకు వలసపోయి హోటళ్లలో వెయిటర్లు గానూ, క్లీనింగ్ బారులగానూ పనులు చేసేవారు. కొన్నిసార్లు అక్కడ జరిగిన ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయి కన్నవారికి అనాథలుగా మార్చేస్తున్న ఘటనలు ఉన్నాయి. ఈ పరిస్థితులు మారాల్సి ఉంది. స్వగ్రామంలోనే ఉపాధి దక్కేలా చూడాలని కోరకుంటున్నారు.

# అగ్నిప్రమాదాల నివారణకు చర్యలు

### కూలీలకు కనీస సౌకర్యాలు సున్నా- కూలీ గిట్టకున్నా తప్పని పని

### ముందు జాగ్రత్తలు అవసమన్న అధికారులు



హైదరాబాద్,ఏప్రిల్30: వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ. దీనికి ముందస్తు చర్యలు తీసుకోకపోవడం ఒక కారణమైతే.. అగ్నిమాపక సిబ్బంది సిద్ధంగా ఉన్నా సమాచారం ఇవ్వడంలో ఆలస్యం కారణంగా మవడం భారీ నష్టం సంభవిస్తోంది. గోదాములు, నివాస గృహాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, చిన్న పరిశ్రమల్లో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. పాఠశాలలు, ఆసుపత్రులు, షాపింగ్‌మాల్స్, గోదాములు, తాత్కాలిక పందిర్లలో ఎక్కువ ప్రమాదాలు విద్యుదాఘాతంతో జరిగే అవకాశం ఉంది. పాఠశాలలు, షాపింగ్‌మాల్స్, ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు క్షేమంగా తప్పించుకునేందుకు వీలుగా చర్యలు తీసుకుని, అందరికీ కనిపించే ప్రదేశంలో ఉంచాలన్నారు. అధిక విద్యుత్తు వాడుతున్న పరిశ్రమలు వందల్లోనే ఉన్నాయి. వేసవిలో పరిశ్రమల్లో అజాగ్రత్త వహిస్తే భారీగా నష్టం జరిగే అవకాశం లేకపోలేదు.

ఇలాంటి సమయంలో మంటలు వ్యాపించకుండా జాగ్రత్త పడితే ప్రమాదాన్ని అరికట్టే అవకాశం ఉంటుందని అగ్నిమాపక అధికారులు అన్నారు. ఈ వేసవిలో ఆయా సంస్థలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదకరమైన వస్తువులు, రసాయనాలు, త్వరగా మండే స్వభావం ఉన్న పరిశ్రమలు తప్పని సరిగా జనావాసాలకు దూరంగా పారిశ్రామిక ప్రాంతాల్లో మాత్రమే స్థాపించాలి. పరిశ్రమల్లో యంత్రాలకు, సరకు, ముడి సరకు నిల్వలను వేర్వేరు గదుల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదం జరిగినప్పుడు అగ్ని కీలలు పరిశ్రమ మొత్తం వ్యాపించక ముందే పొగను గుర్తించి హెచ్చరించే పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. నిప్పును గుర్తించగానే ఇతర కార్మికులను హెచ్చరించేందుకు అలారం అందుబాటులో ఉంది. పరిశ్రమలో కప్పుల నుంచి నీటి జల్లులు కురిపించే పరికరాలు లభిస్తున్నాయి. వీటితో పాటు అత్యాధునిక సాంకేతిక సాధనాలతో ప్రమాదాలను అరికట్టవచ్చిన అన్నారు. ఆయా పరిశ్రమలు లేదా సంస్థలు ఎండా కాలంలో ప్రమాదాల నివారణకు తగినంత నీరు, అగ్నిమాపక సాధనాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

# ఎండల్లో ఉపాధి కార్మికులు అవస్థ

విజయవాడ,ఏప్రిల్30 ఆంధ్రప్రదేశ్‌లోనూ ఎండలు ఠారెత్తిస్తున్నాయి. వడగాలులు ఉధృతంగా వీస్తున్నాయి. వేసవి తీవ్రత, వడగాల్పులతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే భయపడు తున్నారు. ఇళ్లకే పరిమితమైన ప్రజలు ఇప్పుడు ఎండలతో ఇంటినుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాల్లో ఉపాధి హామీ కార్మికులు ఎండలోనే పనులు చేస్తూ శ్రమను స్వేదంగా చిందిస్తున్నారు. వ్యవసాయ కార్మికుల వలసలను నివారించేందుకు వీలుగా ఈ ఏడాది వారికి కనీస పనిదినాలను కల్పించాలన్న లక్ష్యంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నా ప్రత్యేక వసతులేమీ కల్పించడం లేదు. కూలీల రక్షణ చర్యలు తగిన రీతిలో లేవు. ప్రధానంగా మెడికల్ కిట్లు అందుబాటులో లేవు. ఎవరైనా ప్రమాదానికి గురైనా, వేసవి తీవ్రతకు పడిపోయినా ప్రథమ చికిత్స చేసేందుకు తగిన జాగ్రత్తల్లేవు. పంట కాల్వల పనులు ఎక్కువగా చేయిస్తున్నారు. మళ్లీ ఎండలో వెళ్లి ఎండలో పనులకు రావడం కష్టంగా ఉందని కూడా కూలీలు వాపోతున్నారు. అధికారులు ఇచ్చే కొలతల ప్రకారం పనులు చేయడం కష్టంగా ఉంది. పలుగులతో కాల్వలను తవ్వేందుకు ప్రయత్నించగా చాలా మంది మహిళా కూలీలు చేతులు బొబ్బలు ఎక్కుతున్నాయి. ఎండ తీవ్రతకు పలుగులు కూడా కాలిపోతున్నాయని మధ్యాహ్నం మూడు గంటల సమయంలో వీటిని పట్టుకుని తవ్వకాలు నిర్వహించలేకపోతున్నామని మహిళా కూలీలు వాపోతున్నారు. మజ్జిగ, మంచినీళ్ల పంపిణీ అంతంత మాత్రంగానే ఉంది.




# స్వల్ప లాభంతో సరి

ముంబై: ప్రామాణిక ఈక్విటీ సూచీలు వరుసగా రెండో రోజు లాభపడ్డాయి. మంగళవారం ఆరంభ ట్రేడింగ్‌లో 442 పాయింట్లకు పైగా పుంజుకున్న సెన్సెక్స్.. చివరి వరకు అదే జోరును కొనసాగించలేకపోయింది. రోజంతా తీవ్ర ఒడిదుడుకులకు లోనైనప్పటికీ, 70.01 పాయింట్ల స్వల్ప లాభంతో 80,288.38 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 7.45 పాయింట్ల పెరుగుదలతో 24,335.95 వద్ద ముగిసింది. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు పెరగడంతో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. అయితే, రిలయన్స్, ఇన్ఫోసిస్, టీసీఎస్ వంటి దిగ్గజ షేర్లలో కొనుగోళ్లతో పాటు విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల (ఎఫఐఐ) పెట్టుబడులు మార్కెట్‌కు మద్దతుగా నిలిచాయి.




# గూగుల్ పే ద్వారా రూ.12 లక్షల వరకు లోన్స్..

ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసర ఖర్చులతో అనేక మంది కూడా ఆర్థిక ఒత్తిడికి లోనవుతుంటారు. ఈ క్రమంలో లోన్స్ తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తారు. ఇలాంటి సందర్భాల్లో గూగుల్ పే ద్వారా ఈజీగా రూ.12 లక్షల వరకు లోన్స్ తీసుకునే ఛాన్సుంది. అది ఎలా అనేది ఇక్కడ చూద్దాం.ప్రస్తుత జీవనశైలిలో అనేక మందికి ఆర్థిక అవసరాలు క్రమంగా పెరుగుతున్నాయి. సేవింగ్స్ చేసే ధోరణి క్రమంగా తగ్గుతోంది. ఇలాంటి క్రమంలో ఏదైనా పెద్ద మొత్తంలో నగదు కావాలంటే లోన్స్ కోసం అనేక యాప్స్ ఉపయోగించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇలాంటి వారికి గూగుల్ పే (%ఙఖుఎ%) ఈజీగా లోన్స్ అందిస్తోంది. రూ.30,000 నుంచి రూ.12 లక్షల వరకు లోన్లు తీసుకునే అవకాశం ఇస్తోంది. అయితే గూగుల్ పే నేరుగా రుణాలను అందించదు. భారతదేశంలోని ప్రముఖ బ్యాంకులతో భాగస్వామ్యం ద్వారా తక్షణ వ్యక్తిగత రుణాలను అందిస్తోంది.




**వడ్డీ రేటు 10.50% నుంచి**

ఈ క్రమంలో బ్యాంకు శాఖల చుట్టూ తిరిగే పనిలేకుండా గూగుల్ పే ద్వారా ఈజీగా లోన్స్ తీసుకోవచ్చు. తక్కువ డాక్యుమెంటేషన్‌తో వీటిని ఈజీగా పూర్తి చేసుకోవచ్చు. ఈ రుణాలు ప్రత్యేకంగా తక్షణ అవసరాల కోసం రూపొందించబడ్డాయి. పెళ్లిళ్లు, వైద్య ఖర్చులు, టూర్లు లేదా అప్పటికప్పటి ఖర్చులు ఏవైనా కావచ్చు. మీర నుంచి రుణం తీసుకుంటే 10.50% నుంచి 15% వరకు వడ్డీ చెల్లించాల్సి రావచ్చు. మీ క్రెడిట్ స్కోరు ఆధారంగా వడ్డీ రేటు నిర్ణయించబడుతుంది.

# ఐపీఎల్?కు ధోనీ గుడ్? బై చెప్పే సమయం వచ్చేసింది


చెన్నై సూపర్ కింగ్స్ సీనియర్ బ్యాటర్ మహేంద్రసింగ్ ధోనీ 43ఏళ్ల వయసు లోనూ కెప్టెన్?గా వ్యవహరిస్తున్నాడు. అయితే ధోనీ ఐపీఎల్? రిటైర్మెంట్?పై ఇప్పటికే అనేక సార్లు చర్చ జరిగింది. ఇదే ఆఖరి సీజన్ అంటూ గత రెండేళ్లుగా ధోనీ ఐపీఎల్ కెరీర్?పై ప్రచారం సాగుతోంది. కానీ, ఆ ప్రచారాలను కొట్టిపారేయడం, మళ్లీ కొత్త సీజన్?లో ధోనీ బరిలోకి దిగడం మామూలు విషయమైంది. తాజాగా అతడి ఐపీఎల్ కెరీర్?పై ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ అడమ్ గిల్?క్రిస్ట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్?కు ధోనీ గుడ్? బై చెప్పే సమయం వచ్చేసిందని గిల్ క్రిస్ట్ అభిప్రాయపడ్డాడు. 2025 సీజన్ తర్వాత ఐపీఎల్?కు ధోనీ రిటైర్మెంట్ ప్రకటించాలని అన్నాడు. క్రికెట్?కు, ఐపీఎల్?కు ధోనీ ఒక ఐకాన్ లాంటి వాడని చెప్పిన గిల్లీ, ఇందులో అతడు కొత్తగా నిరూపించ కోవాల్సిందేమీ లేదని పేర్కొన్నాడు.'క్రికెట్?లో ధోనీ కొత్తగా నిరూపించుకోవాల్సింది ఏమీ లేదు. ఫ్యూచర్?లో ఏం చెయ్యాలో



అతడికి తెలుసు. కానీ, వచ్చే ఏడాది ధోనీ ఐపీఎల్ బరిలోకి దిగాల్సిన అవసరం లేదు. ధోనీ నువ్వు ఓ ఛాంపియన్, వరల్డ్? క్రికెట్?కు ఐకాన్?లాంటి వాడివి. లవ్? యూ' అని గిల్?క్రిస్ట్ పంజాబ్?తో మ్యాచ్ ముంగిట అన్నాడు.అయితే పలుమార్లు తన రిటైర్మెంట్ ప్రస్తావన రావడం వల్ల స్వయంగా ధోనీయే ఇటీవల దీనిపై స్పందించాడు. ఇప్పట్లో రిటైర్మెంట్ ప్రకటించేది లేదని అన్నాడు. 'ఇప్పటికిప్పుడు ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించను. నేను ఇంకా ఐపీఎల్‌లో ఆడుతున్నా. ఈ విషయంపై ఏడాదికి ఒకసారి ఆలోచిస్తా. ప్రస్తుతం నాకు 43ఏళ్లు. జులైలో నా ఏజ్ 44ఏళ్లు వస్తాయి.

# ఇంగ్లాండ్ పర్యటనకు బోర్డు ప్లాన్

## రజత్ పాటిదార్, కరుణ్ నాయర్‌లపై దృష్టి



ఐపీఎల్ 2025 ముగిసిన తర్వాత, టీం ఇండియా ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ కోసం ఇంగ్లాండ్‌లో పర్యటిస్తుంది. భారత జట్టు ఇంగ్లాండ్ పర్యటనకు బీసీసీఐ సన్నాహాలు ప్రారంభించింది. ఐదు టెస్ట్‌ల సిరీస్, దానికి ముందు జరిగే ఇండియా 'ఎ' పర్యటన కోసం బోర్డు ఆటగాళ్ల పేర్లను సిద్ధం చేసింది. టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రకారం, రోహిత్ శర్మ ఇండియా 'ఏ', టెస్ట్ జట్ల కోసం ఎంపిక చేసిన దాదాపు 35 మంది ఆటగాళ్ల షార్ట్‌లిస్ట్‌లో చోటు దక్కించుకున్నాడు. టెస్ట్ జట్టులో అతని స్థానం గురించి ఊహాగానాలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఇంత ముఖ్యమైన పర్యటనలో అతన్ని కెప్టెన్సీ నుంచి తొలగించడానికి జట్టు సిద్ధంగా ఉందో లేదో సెలెక్టర్లు, బోర్డు ఇప్పటికీ ఖచ్చితంగా చెప్పలేకపోతున్నట్లు తెలుస్తోంది. బోర్డు ఇంగ్లాండ్ పర్యటనను ప్లాన్ చేయడం ప్రారంభించింది. మే రెండవ వారం నాటికి సెలెక్టర్లు జట్లను ఎంపిక చేసే అవకాశం ఉంది. సెలెక్టర్లకు అతిపెద్ద తలనొప్పి ఏమిటంటే, 5 లేదా 6వ స్థానంలో స్థిరమైన మిడిల్ ఆర్డర్ టెస్ట్ బ్యాట్స్‌మన్‌ను కనుగొనడమే. ఈ స్థానానికి సెలెక్టర్లు రజత్ పాటిదార్, కరుణ్ నాయర్‌లను చూస్తున్నారంట. మే 25న ఐపీఎల్ ముగిసిన వారం తర్వాత ప్రారంభం కానున్న ఇండియా 'ఎ' సిరీస్‌లో వీరిద్దరినీ రంగంలోకి దింపే ఛాన్స్ ఉంది. ఆసక్తికరంగా, శ్రేయాస్ అయ్యర్, అక్షర్ పటేల్‌లను ఇంకా షార్ట్‌లిస్ట్‌లో చేర్చలేదంట. బీసీసీఐ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం- ఈ సిరీస్ సమయంలో బలమైన కెప్టెన్ అవసరమని బోర్డు భావిస్తున్నందున రోహిత్ ఈ పర్యటనకు వెళ్లే అవకాశం ఉంది. ఇది ఆస్ట్రేలియా పర్యటన వలె కష్టంగా ఉండే అవకాశం ఉంది. మిడిల్ ఆర్డర్‌లో సర్ఫరాజ్ ఖాన్ సామర్థ్యంపై జట్టు యాజమాన్యం చాలా తక్కువ నమ్మకం చూపించింది. నాయర్, పాటిదార్ రెడ్ బాల్ ఆటగాళ్ళు, మంచి ఫామ్‌లో ఉన్నారు. వీరిలో కనీసం ఒకరు ఇండియా 'ఎ' జట్టులో ఉంటారని భావిస్తున్నారు. అయ్యర్ విషయానికొస్తే, టెస్ట్ క్రికెట్‌లో అతని పేలవమైన ప్రదర్శన ఆధారంగా గత సంవత్సరం అతనిని తొలగించారు. తుది నిర్ణయం ఇంకా తీసుకోలేదు.

# కుల్దీప్, రింకూ 'చెంపదెబ్బ' కాంట్రవర్సీ..

ఐపీఎల్ అంటే ఉత్కంఠ మ్యాచ్?లే కాదు, కాంట్రవర్సీలకు కేరాఫ్ అడ్రస్. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత సీజన్?లోనూ దిల్లీ క్యాపిటల్స్- కోల్?కతా నైట్?రైడర్స్? మ్యాచ్?లో అనూహ్య ఘటన జరిగింది. ఈ మ్యాచ్ అనంతరం దిల్లీ ప్లేయర్ కుల్దీప్, కేకేఆర్ ఆటగాడు రింకూ సింగ్?ను రెండుసార్లు చెంపపై కొట్టాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కుల్దీప్ చర్యలపై నెటిజన్లు ఫైర్ అవుతున్నారు. ఇది క్రీడా స్ఫూర్తికి విరుద్ధం అని కామెంట్ చేస్తున్నారు.ఈ క్రమంలో దిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ తాజాగా ఈ కాంట్రవర్సీకి చెక్ పెట్టింది. ఈ ఇద్దరూ కలిసి ఉన్న వీడియో ఒకటి షేర్ చేసింది. ఈ వీడియోలో రింకూ- కుల్దీప్ హార్ట్ సింబల్స్?తో కెమెరాకు ఫోజు ఇస్తూ సరదాగా మాట్లాడుకుంటున్నారు. అంతేకాకుండా ఈ వీడియోకు ఓన్లీ ప్యార్ (ప్రేమ) అంటూ దిల్లీ క్యాపిటల్స్? క్యాప్షన్ కాసుకొచ్చింది. దీంతో నెటిజన్లు కూల్ అవుతున్నారు.మ్యాచ్ ముగిసిన తర్వాత కుల్దీప్- రింకూ సహా ఇతర ప్లేయర్లు కలిసి స్టేడియంలో మాట్లాడుకుంటున్నారు. అప్పటిదాకా నవ్వుతూ సరదాగా మాట్లాడిన కుల్దీప్ ఉన్నట్టుండి రింకూపై ఓ చెంప దెబ్బ వేశాడు. ఏం జరిగిందో తెలియని కోల్‌కతా ప్లేయర్ రింకూ



ఆశ్చర్యానికి లోనయ్యాడు. ఆయినప్పటికీ ఈ విషయాన్ని తాను ఫన్నీగానే తీసుకున్నాడు. అయితే వెంటనే కుల్దీప్ మరోసారి కొట్టడం వల్ల రింకూ అసహనానికి లోనైనట్లు ఆ విడియోలో కన్పించింది.కాగా, మ్యాచ్ విషయానికొస్తే కోల్?కతా 14 పరుగుల తేడాతో నెగ్గింది. 205 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో దిల్లీ ఓవర్లన్నీ ఆడి 190-9 పరుగులకే పరిమితమైంది. ?డూప్లెసిస్ (62), అక్షర్ పటేల్ (43) రాణించారు. చివర్లో విప్రజ్ నిగమ్ (39) పోరాడినా ఫలితం దక్కలేదు. కేకేఆర్ బౌలర్లలో సునీల్ నరైన్ 3, వరుణ్ చక్రవర్తి 2, అనుకుల్ రాయ్, వైభవ్, రస్సెల్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన కోల్?కతా 20 ఓవర్లలో 204-9 స్కోర్ చేసింది. రఘువంశీ (44), రింకూ సింగ్ (36) రాణించారు. గుర్బాజ్ (26), నరైన్ (27) వేగంగా ఆడారు.

# అఫ్రిది వ్యాఖ్యలపై చలరేగిన వివాదం



సోషల్ మీడియాలో పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది- టీమ్ఇండియా మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ మాటల యుద్ధం వైరల్‌గా మారింది. 2025 ఏప్రిల్ 22న జమ్మూ- కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనిపై అఫ్రిది భారత సైన్యం గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో వివాదం మొదలైంది.దాడి తర్వాత అఫ్రిది ఒక పాకిస్థాన్ న్యూస్ ఛానెల్‌లో వింత వాదన చేశాడు. భారత సైన్యం తమ సొంత ప్రజల మరణాలకు పరోక్షంగా బాధ్యత వహించిందని, ఈ ఘటనకు సైన్యం ఆ ప్రాంతంలో లేకపోవడమే కారణమని అన్నాడు. కశ్మీర్‌లో 800,000 మంది సైన్యం ఉన్నప్పటికీ, వారు దాడిని నిరోధించడంలో విఫలమయ్యారని పేర్కొన్నాడు. భారతదేశం తరచుగా ఇటువంటి ఘటనలకు ఆధారాలు లేకుండా పాకిస్థాన్‌ని నిందిస్తుందని, భారతదేశంలో పటాకులు పేలినా, పాకిస్థాన్‌ని నిందిస్తారని అఫ్రిది ఆరోపించాడు. అతడి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.ఈ క్రమంలోనే శిఖర్ ధావన్ స్పందించాడు. 'టైమ్స్ ఆఫ్ ఇండియా' కథనాన్ని ఉటంకిస్తూ, నిరాధారమైన ప్రకటనలు చేయడం మానేయమని సూచించాడు. ధావన్ 1999 కార్గిల్ యుద్ధంలో పాకిస్థాన్‌పై భారతదేశం సాధించిన విజయాన్ని గుర్తు చేశాడు. 'కార్గిల్ మే భీ హరయా థా,.ఈ వ్యాఖ్య 2019లో భారత వైమానిక దళ పైలట్ అభినందన్ వర్ధమాన్‌ను పాకిస్థాన్ బంధించిన ఘటనను సూచిస్తూ చేసిన అవమానంగా అనిపించింది. అప్పుడు విచారణ సమయంలో, అభినందన్ ప్రశాంతంగా 'టీ అద్భుతంగా ఉంది' అని అన్నాడు.

# జైలర్-2లో రజనీతో బాలయ్య


## కోలీవుడ్‌లో తాజా చర్చ

జనీకాంత్ జైలర్ సినిమాలో అనేకమంది స్టార్ నటులు తారసపడతారు. మోహన్ లాల్ వంటి దిగ్గజ నటులు ఇందులో కనిపిస్తారు. ఇప్పుడు జైలర్-2 తెరకెక్కుతోంది. ఈ సినిమాలో బాలకృష్ణ కూడా నటించబోతున్నారన్న వార్త బాలయ్య అభిమానుల్లో జోష్ నింపింది. రజనీకాంత్ ,బాలకృష్ణ కలిసి తెరపై సందడి చేయబోతున్నారని కోలీవుడ్ వర్గాలు అంటున్నాయి. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'జైలర్2' మూవీ షూటింగ్ ఇటీవలే ప్రారంభమైంది. ఇందులో ఓ కీలక పాత్ర కోసం నందమూరి బాలకృష్ణను చిత్ర బృందం సంప్రదించిందట. అందుకు ఆయన సుముఖత వ్యక్తం చేసినట్లు- తమిళ చిత్ర వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, దీనిపై చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. రజనీ-నెల్సన్ కాంబినేషన్‌లో వచ్చిన యాక్షన్ కామెడీ ఫిల్మ్ 'జైలర్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. నెల్సన్ టేకింగ్, ఎలివేషన్స్‌కు తోడు రజనీకాంత్ స్టైలిష్ నటన సినిమాకు అదనపు బలాన్ని ఇచ్చింది. ఆ మూవీ కొనసాగింపుగా 'జైలర్2' రూపొందుతోంది. తొలి భాగంలో శివరాజ్‌కుమార్, మోహన్‌లాల్, జాకీ‌ష్రాఫ్ వంటి నటీనటులు సినిమాను మలుపుతిప్పే అతిథి పాత్రల్లో మెరిశారు. ఇప్పుడు అలాంటి పాత్రనే బాలకృష్ణ పోషించబోతున్నారని టాక్. జైలర్'లోనూ బాలకృష్ణను తీసుకుందామని తాను అనుకున్నట్లు నెల్సన్ ఓ సందర్భంలో చెప్పారు. అయితే, బాలకృష్ణకు ఉన్న ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని ఆ పాత్రను తీర్చిదిద్దలేకపోవడంతో ముందుకు వెళ్లలేదని అన్నారు. ఇప్పుడు నెల్సన్ ఆ పని పూర్తి చేసినట్లు తెలుస్తోంది.



# రజనీ సార్ ..సలహాలు పాటిస్తున్నా

## విక్టరీ వెంకటేశ్ ఆసక్తికర వ్యాఖ్య



విక్టరీ వెంకటేశ్ ఇప్పుడు ఫుల్ స్వింగ్ లో ఉన్నాడు. మొన్ననే సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో మంచి హిట్ కొట్టాడు. దాని తర్వాత త్రివిక్రమ్ తో సినిమా చేస్తారనే ప్రచారం ఉంది. అయితే తాజాగా ఆయన ఓ ఇంట ర్వ్యూలో పాల్గొని ఆసక్తికర విషయా లను పంచుకున్నారు. నేను మొదటి నుంచి ఆధ్యాత్మికతను ఎక్కువగా పాటిస్తాను. తమిళ స్టార్ హీరో రజినీకాంత్ కూడా ఇలాగే ఆధ్యాత్మికతను ఎక్కువగా పాటిస్తుంటారు. నేను సినిమాల్లోకి వచ్చిన మొదట్లో రజినీకాంత్ తో ఎక్కువగా మాట్లాడేవాడిని. ఆయన మా నాన్న గారితో కూడా సినిమాలు చేశారు. నేను ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో ఆయన నాకు ఒక మాట చెప్పారు. సినిమా రిలీజ్ టైమ్ లో మన పోస్టర్లు కట్టారా.. కటౌట్లు- పెట్టారా అనేవి ఆలోచించొద్దు. మన ముఖం పోస్టర్లలో సరిగ్గా కనిపిస్తుందా అనేది కూడా పట్టించుకోవద్దు. మంచి సినిమాలు చేయు. అవే నిన్ను జనాల్లోకి తీసుకెళ్తాయని చెప్పారు. అందుకే నేను అప్పటి నుంచి పబ్లిసిటీ-గురించి పెద్దగా పట్టించుకోను. ఈ పోస్టర్లు, కటౌట్ల జోలికి వెళ్లను. కేవలం మంచి సినిమాలు చేయాలని మాత్రమే ఆలోచిస్తుంటాను. అదే నన్ను సక్సెస్ చేసిందని అనుకుంటున్నాను' అంటూ చెప్పుకొచ్చారు వెంకటేశ్.

# ప్రాధాన్యం ఉన్న పాత్రల కోసం చూస్తున్న నివేదా



కథలో తన ప్రాధాన్యత ఉంటేనే సినిమా చేస్తోంది మలయాళ కుట్టీ నివేదా థామస్. తెలుగులో చేసినవీ తక్కువ సినిమాలే అయినా గుర్తించిపోయే రోల్స్ చేసింది. నాని జెంటిల్ మెన్‌తో కెరీర్ స్టార్ట్ చేసిన నివేదా నిన్నుకోరి, జై లవకుశతో హ్యాట్రిక్ హిట్ అందుకుని టాక్ ఆఫ్ ది టాలీవుడ్ అయ్యింది. గ్లామర్ పాత్రలకు నో చెబుతూ కథ నచ్చితేనే ప్రాజెక్ట్ యాక్సెప్ట్ చేస్తూ యునిక్ ఐడెంటిటీ-ని సొంతం చేసుకుంది. పవన్ కళ్యాణ్, జూనియర్ ఎన్టీఆర్, నాని లాంటి స్టార్లతో జోడీ కట్టింది నివేదా థామస్. కానీ శాకినీ డాకిని తర్వాత ఆచితూచి సినిమాలు చేస్తోంది. లాస్ట్ ఇయర్ 35 చిన్న కథ కాదు అంటూ ఓ సగటు మహిళ పాత్రలో మెస్మరైజ్ చేసేసిందీ బ్యూటీ. ఇద్దరు పిల్లలు తల్లిగా డీ గ్లామర్ పాత్రల్లో మెరిసింది. ఈ సినిమా వచ్చి దాదాపు 8 నెలలు కావొస్తున్నా కొత్త మూవీ ఎనౌన్స్ చేయలేదు. అయితే విజయ్ సేతుపతితో టాలీవుడ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ ఓ మూవీని ఎ÷-లాన్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ క్యారెక్టర్ కోసంఈ కేరళ కుట్టీ-ని తీసుకున్నారని వార్తలు వచ్చాయి. కానీ అదేం లేదని పూరి టీ-ం క్లారిటీ-ఇచ్చింది. సో ప్రస్తుతం నివేదా చేతిలో సినిమాలేవీ లేవనే చెప్పాలి. ఒకప్పుడు స్టార్ హీరోలతో సినిమాలు చేసి ఇప్పుడు ఒక్క సినిమా కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. ఇదిలా ఉం-టె- 35 సినిమా కోసం బరువు పెరిగిన నివేదా ప్రస్తుతం బరువు తగ్గే పనిలో ఉంది అందుకే సినిమాలు చేయట్లేదు అనే టాక్ కూడా వినిపిస్తోంది.

# నాని హిట్ మూవీకి టిక్కెట్ల రేట్లు పెంపు




నేచురల్ స్టార్ నాని నటించిన హిట్-3 మే1 న గురువారం రిలీజ్ కాబోతోంది. శైలేష్ కొలను డైరెక్షన్ లో వస్తున్న మూడో సినిమా. ఇప్పటికే వచ్చిన రెండు పార్టులు మంచి హిట్ అయ్యాయి. అందుకే మూడో పార్టు మీద అంచనాలు పెరుగుతున్నాయి. పైగా ఎన్నడూ లేనంతగా ఇందులో వైలెంటిక్ పాత్రలో నటిస్తున్నాడు నాని. ఇప్పటికే వచ్చిన టీజర్, ట్రైలర్ అంచనాలను పెంచేశాయి. దీంతో మూవీ కోసం ఫ్యాన్స్ ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ మూవీ టికెట్ల రేట్లు పెంచిన తర్వాతనే అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయాలని మూవీ టీమ్ ప్లాన్ చేస్తోంది. తాజాగా ఏపీ ప్రభుత్వం మూవీ టీమ్ కు గుడ్ న్యూస్ చెప్పింది. టికెట్ల రేట్లను పెంచుతూ జీవో విడుదల చేసింది. సింగిల్ స్క్రీన్లలో రూ. 50, మల్టీప్లెక్స్ లలో రూ. 75 వరకు పెంచుకునేందుకు పర్మిషన్ ఇచ్చింది. జీఎస్టీతో కలిపి ఈ ధరలను పెంచింది. మూవీ విడుదలైన తేదీ నుంచి వారం వరకు ఈ ధరలు ఉంటాయి. ఆ తర్వాత మామూలు ధరలకే టికెట్లు-అందుబాటు-లో ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. వాస్తవానికి జీవో నిన్ననే వస్తుందని అంతా అనుకున్నారు. కానీ అనుకోని కారణాలతో ఆలస్యం అయింది. ఇప్పుడు జీవో రావడంతో మూవీ అడ్వాన్స్ బుక్ మై షోలో ఓపెన్ అయ్యాయి. ఇందులో శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో దీన్ని తెరకెక్కించారు. ఇటు తెలంగాణలో మాత్రం టికెట్ల రేట్లు పెంచట్లేదు.

# నిర్మాతగా వైవిధ్యమైన కథలు ఎంచుకుంటా



శుభం సినిమాతో నిర్మాతగా మారిన సమంత నటిగా వైవిధ్యమైన పాత్రలతో అలరించిన సమంత నిర్మాతగానూ తొలి అడుగు వేసేందుకు సిద్ధమైంది. తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై నిర్మించిన తొలి సినిమా 'శుభం' మే 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఒకే రకమైన చిత్రాలకు పరిమితం కావాలని నేను అనుకోవడం లేదు. ఎన్నో కథలు వినడానికి సిద్ధంగా ఉన్నాను. ఒక మహిళగా నాకు ఎలాంటి చిత్రాలు నచ్చుతాయో అలాంటి వాటిని నిర్మించాలని భావిస్తున్నా. రొటీ-న్‌కు భిన్నమైన కథలను రూపొందిస్తానని తెలిపారు. 'శుభం' సినిమా కచ్చితంగా ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకుంటుందని నమ్మకం ఉందన్నారు. సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల 'శుభం'ని తెరకెక్కించారు. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. వినోదం నిండిన హారర్ థ్రిల్లర్‌గా ముస్తాబైనట్లు ట్రైలర్ ఆధారంగా అర్థమవుతోంది. ఓ ఊర్లోని మహిళలంతా ఒక సీరియల్ చూస్తూ దెయ్యం పట్టినట్లు-గా ప్రవర్తించడం.. వాళ్ల బారి నుంచి ప్రాణాలు కాపాడుకునేందుకు ఆ ఊర్లోని మగవాళ్లంతా అష్టకష్టాలు పడటం.. ఆఖర్లో సమంత మాతాజీగా ప్రత్యేక పాత్రలో కనిపించడం - ట్రైలర్‌లో ఆకర్షణగా నిలిచాయి.




# భారీ బడ్జెట్ చిత్రాలతో లాభం లేదు

## గతానుభవాలతో అడుగేస్తున్న మోహన్ లాల్

భారీ బడ్జెట్ అండ్ ప్రయోగాత్మక చిత్రాలు చేసి దెబ్బతిన్నాడు మోహన్ లాల్. మాల్కోటై వాలిబన్, దర్శకత్వం వహించిన బర్రోజ్ సినిమాలు బాక్సాఫీస్ దగ్గర ఘోర పరాజయం పాలయ్యాయి. బర్రోజ్ ఒక్కటే వంద కోట్లకు పైగా నష్టాన్ని తెచ్చిపెట్టింది. రూ. 150 కోట్ల పెట్టి బొమ్మ తీస్తే రూ. 20 కోట్లను కూడా రాబట్టుకోలేకపోయింది. ఈ రెండు ప్లాపులతో కాస్తంత తడబడిన మాలీవుడ్ స్టార్ హీరోను మళ్లీ ట్రాక్ ఎక్కించింది లూసిఫర్ 2 ఎంపురన్.మార్చి 27న రిలీజైన ఎంపురన్ ఓవరాల్‌గా రూ. 260 కోట్లకు పైగా కలెక్ట్ చేసి మాలీవుడ్ చరిత్రలోనే హయ్యెస్ట్ గ్రాసర్ గా సరికొత్త రికార్డును సృష్టించింది. ఇప్పుడు లేటెస్ట్‌గా నెల రోజుల గ్యాప్‌లోనే వచ్చిన తుడరుమ్ కూడా హిట్ కొట్టేసింది. 15 ఏళ్ల తర్వాత లాలట్టన్‌తో జోడీ కట్టింది సీనియర్ బ్యూటీ-శోభన. దృశ్యం తరహాలోనే ఇది కూడా ఫ్యామిలీ అండ్ రివేంజ్ డ్రామాగా తీసుకువచ్చాడు డైరెక్టర్ తరుణ్ మూర్తి. ఏప్రిల్ 25న రిలీజైన తుడరుమ్ దూసుకెళుతోంది. ఇప్పుడు వంద కోట్ల క్లబ్‌లోకి జాయిన్ అవుతోంది. ఎంపురన్, తుడరుమ్ హిట్లతో మాల్కో-టై వాలిబన్, బర్రోజ్ లెక్కలు సరిచేసినట్లయ్యింది మోహన్ లాల్. ప్రయోగాల కంటే సింపుల్ ఫ్యామిలీ మ్యాన్ గెటప్‌లోనే కోట్లు కొల్లగొడుతున్నాడు. అందులోనూ తక్కువ బడ్జెట్ చిత్రాలే కాసుల వర్షం కురిపిస్తున్నాయి.